ప్రజాశక్తి

సోమవారం 8 సెప్టెంబర్ 2025 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

ఈ క్రాప్ పూర్తయ్యేనా ?



- 3,55,824 ఎకరాల్లో ఖరీఫ్ సాగు
- ఇప్పటి వరకు 1.24 లక్షల ఎకరాలే నమోదు
- నెలాఖరు వరకే నమోదు గడువు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

రైతులు పండించిన పంటల సేకరణ, ప్రకృతి వైపరీత్యాల సమయంలో నష్టపోయిన పంటలకు పరిహారం చెల్లింపుకు ప్రభుత్వం ఈ క్రాప్‌ను ప్రామాణికంగా తీసుకుంటోంది. పంటల సాగు ప్రారంభమైన రెండు నెలల కాలంలో కృష్ణాజిల్లాలో ఈ క్రాప్ నమోదు 32 శాతం మాత్రమే పూర్తయింది. ఈ ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో జరిగిన వ్యవసాయశాఖ సహాయకుల (విఎఎ) బదిలీలు గందరగోళం ఈ క్రాప్ నమోదు నత్తనడకన సాగుతోందనే ఊహాగానాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నిర్ధేశించిన సెప్టెంబర్ నెలాఖరు లోపు మరో 68 శాతం నమోదు పూర్తి చేయడంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. నమోదు ప్రక్రియ రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. నమోదుకు రైతు సేవా కేంద్రాలు (ఆర్‌ఎస్‌కె)ల చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారు.

రైతులు క్షేత్రస్థాయిలో సాగు చేసిన పంటలను పరిశీలించి వాటి వివరాలను విఎఎలు ఈ క్రాప్ నమోదు చేయాల్సి ఉంది. ఈ సీజన్ ప్రారంభంలో ఉమ్మడి కృష్ణాజిల్లాలో 475 మంది విఎఎలను బదిలీ చేశారు. ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలు, ఒత్తిడితో బదిలీల్లో తమకు అన్యాయం జరిగిందని 52 మంది విఎఎలు న్యాయస్తానాలను ఆశ్రయించారు. దీనిపై హైకోర్టు స్టేటస్‌కో ఇచ్చి వ్యవసాయశాఖను వివరణ కోరింది. 33 మంది ఇప్పటికి తమకు కేటాయించిన ప్రాంతాల్లో విధుల్లో చేరలేదు. విఎఎల బదిలీల్లో నెలకొన్న గందరగోళం ఈ క్రాప్ నమోదుపైన ప్రభావం చూపింది. ఖరీఫ్ పంటల సాగు ప్రారంభం నుంచే ఈ క్రాప్ నమోదు చేయాల్సి ఉంది. ఈ సీజన్‌లో జూన్ నెలాఖరు నుంచి పంటల సాగు ప్రారంభమైనా 45 రోజులు ఆలస్యంగా అగస్టు నుంచి జిల్లాలో ఈ క్రాప్ నమోదు ప్రారంభించారు. ఇప్పటి వరకు 3 లక్షల 55 వేల 824 ఎకరాల్లో వివిధ పంటలు సాగయ్యాయి. ఈ నెలాఖరుకు (మిగతా 2లో)



లోగో ఆవిష్కరణలో మాట్లాడుతున్న విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్

కృష్ణా తీరంలో 'విజయవాడ ఉత్సవ్'


- ఈ నెల 22 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహణ
- లోగో ఆవిష్కరించిన ఎంపి శివనాథ్, సినీనటులు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్, కంకిపాడు

దసరా ఉత్సవాలను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో శ్రేయాస్ మీడియా సంస్థ సహకారంతో ప్రతిష్మాత్మకంగా 'విజయవాడ ఉత్సవ్' నిర్వహిస్తున్నట్లు విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ పేర్కొన్నారు. ఈ నెల 22 నుంచి అక్టోబర్ 2 వరకు కృష్ణానది తీరం, తుమ్మలపల్లి కళాక్షేత్రం, ఘంటసాల సంగీత కళాశాల, ఇందిరాగాంధీ మైదానం, గొల్లపూడిలోని ఎగ్జిబిషన్ మైదానాల్లో వేడుకలు జరగనున్నాయని తెలిపారు. పర్యాటక రంగానికి ప్రోత్సాహం అందించే లక్ష్యంతో వినోదభరిత కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, (మిగతా 2లో)

ఆలయాలు మూసివేత

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: ఇంద్రకీలాద్రిపై ఉన్న శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానాన్ని చంద్రగ్రహణం కారణంగా మూసివేశారు. ఆలయ ప్రధాన దేవాలయంతో పాటు ఉప ఆలయాలన్నింటినీ మూసివేసినట్లు వైదిక కమిటీ తెలిపింది. ఆదివారం మధ్యాహ్నం 3:30 నుండి కవాట బంధనంతో ఆలయం మూసివేశారు. సోమవారం తెల్లవారుజామున 3 నుండి 8:30 గంటల వరకు ఆలయ శుద్ధి, స్నపనాభిషేకం, అర్చన వంటి కార్యక్రమాల అనంతరం యాత్రికులకు తిరిగి దర్శన అవకాశం కల్పించనున్నట్లు ఇఒ శీనానాయక్ తెలిపారు. మోపిదేవి గ్రామంలోని శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానాన్ని ఆదివారం మధ్యాహ్నం 12:30 గంటలకు మూసివేశారు. సోమవారం ఉదయం మహా సంప్రోక్షణ అనంతరం పది గంటల నుండి దర్శనాలను అనుమతించనున్నారు. అలాగే జగ్గయ్యపేట మండలంలోని తిరుమలగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానాన్ని, పెనుగంచిప్రోలులోని తిరుపతమ్మ తల్లి ఆలయాన్ని మూసివేశారు.



దుర్గగుడికి తాళాలు వేస్తున్న అధికారులు

సంపూర్ణ చంద్రగ్రహణం వీక్షణ



సంపూర్ణ చంద్రగ్రహణాన్ని ప్రజలు ప్రత్యక్షంగా వీక్షించడానికి జన విజ్ఞాన వేదిక (జెవివి) విజయవాడ నగర కమిటీ, విజయవాడ స్కై వాచర్స్ ఆధ్వర్యంలో విజయవాడలోని గాంధీ హిల్‌పై ఆదివారం రాత్రి రెండు టెలిస్కోప్‌లు ఏర్పాటు చేశారు. అయితే విజయవాడలో ఆకాశం మేఘావృతంగా ఉండడంతో చంద్రగ్రహణాన్ని పూర్తిగా చూడలేకపోయారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక నగర ప్రధాన కార్యదర్శి వెలగా శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు నాగేశ్వరరావు, బోయి రవి, డాక్టర్ హనుమయ్య, రాజశేఖర్, శోభన్ కుమార్, విజయవాడ స్కైవాచర్స్ కన్వీనర్ పోతిన ఉమ, జిల్లా సైన్స్ ఆఫీసర్ హుస్సేన్, జెవివి ప్రతినిధి బోయి రవి తదితరులు పాల్గొన్నారు.

యూరియాపై ఆందోళనొద్దు

- 12 వేల మెట్రిక్ టన్నుల సరఫరాకు చర్యలు
- వ్యవసాయ శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజశేఖర్

ప్రజాశక్తి గూడూరు, పామర్రు, కలెక్టరేట్ (కృష్ణా)


రైతులకు అవసరమైనంత యూరియా సరఫరా చేసేందుకు చర్యలు తీసుకున్నాయని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి.రాజశేఖర్ అన్నారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి పామర్రు, గూడూరు మండలాల్లో ఆదివారం ఆయన పర్యటించారు. రైతులతో ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ యూరియా సరిపడా రావడం లేదని, ఎండలు కావడంతో వాతావరణం మారడంతో కలుపు మొక్కలు తీయడానికి ఒక కట్ట యూరియా వాడుతున్నామని, అందువల్ల ఎకరాకు కనీసం మూడు కట్టల యూరియా అవసరం ఉందన్నారు. వెదజల్లే పద్ధతిలో సాగు చేయడం, వర్షాలు లేకపోవడం, కలుపు ఎక్కువగా ఉండటంతో యూరియా అవసరం పెరిగిందని చెప్పారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ అధికంగా యూరియా వాడటం వల్ల పంట నష్టమే కాకుండా భూసారం కూడా దెబ్బతింటుందని చెప్పారు. ఈ సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా గత సంవత్సరం కంటే లక్ష మెట్రిక్ టన్నుల యూరియా అదనంగా రైతులకు సరఫరా చేశామన్నారు. ప్రకృతి వ్యవసాయం చేయడంతో (మిగతా 2లో)



రైతులతో మాట్లాడుతున్న రాజశేఖర్

సర్కారు బడుల్లో తగ్గిన ప్రవేశాలు

ప్రభుత్వ విద్యా విధానాలే కారణం !



ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

విద్యా వ్యవస్థలో సంస్కరణల పేరుతో సర్కారు బడులను కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోంది. దీంతో ప్రభుత్వ పాఠశాలలో చేరే వారి సంఖ్య ప్రతి ఏడాది తగ్గుతూ వస్తుంది. విద్యారంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని, కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామని, ఇంగ్లీష్ మీడియం బోధన ప్రవేశపెట్టామని, పౌష్టికాహారం అందిస్తున్నామని కూటమి సర్కార్ చెబుతున్న మాటలకు క్షేత్ర స్థాయిలో వాస్తవానికి భిన్నంగా ఉన్నాయి. ప్రభుత్వం చెబుతున్నట్లు ఉంటే ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు భారీగా పెరగాలి కానీ కృష్ణాజిల్లాలో మాత్రం ఇందుకు భిన్నంగా ప్రవేశాలు వేల సంఖ్యలో తగ్గాయి. ఇందుకు కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలే కారణమని పలు ఉపాధ్యాయ సంఘాలు ఆరోపిస్తున్నాయి.

ప్రభుత్వ విధానాల పుణ్యమాని సర్కారు పాఠశాలలకు వచ్చే విద్యార్థుల సంఖ్య ప్రతిఏటా తగ్గిపోతుంది. దీని వల్ల పేద పిల్లలు విద్యకు దూరం అవుతున్నారు. కృష్ణా జిల్లాలో గత విద్యా సంవత్సరంతో పోల్చుకుంటే ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో 6,241 మంది విద్యార్థుల ప్రవేశాలు తగ్గాయి. అధిక సంఖ్యలో విద్యార్థులు ప్రభుత్వ బడులకు బారులు తీరుతున్నారంటూ ప్రభుత్వ పెద్దలు, అధికారులు చెబుతున్న ప్రచారానికి భిన్నంగా క్షేత్రస్థాయిలో కనపడుతోంది. (మిగతా 2లో)

మొదటిపేజీ తరువాయి

ఈ క్రాప్ పూర్తయ్యేనా ?

మరో ఎనిమిది వేల ఎకరాల్లో పంటలు సాగవుతాయని అంచనా. మొత్తం 3 లక్షల 63 వేల 824 ఎకరాలు ఈ క్రాప్ నమోదు చేయాలి. సెప్టెంబర్ ఆరో తేదీ నాటికి కేవలం లక్ష 24 వేల 126 ఎకరాల విస్తీర్ణంలో మాత్రమే ఈ క్రాప్ నమోదు పూర్తయింది. కేవలం 23 రోజుల వ్యవధిలో మరో 2, 39, 698 ఎకరాల నమోదు చేయాల్సి ఉంది.

నమోదులేకుంటే తంటా !

వివిధ కారణాలతో జిల్లాలోని పలు ప్రాంతాల్లో గత ఏడాది ఈక్రాప్ నమోదు చేయలేదు. కుప్పనూర్చిడి పూర్తయిన తర్వాత ధాన్యం విక్రయించడం రైతులకు సమస్యగా మారింది. వ్యవసాయశాఖ అధికారుల నిర్లక్ష్యంతోనే ఈ క్రాప్ నమోదు జరగలేదని ఆరోపిస్తూ ఘంటసాల మండలంలో రెండు గ్రామాల రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. సీజన్ ముగిసిన తర్వాత నమోదుకు అవకాశం లేదని అధికారులు చెప్పడంతో ధాన్యం వ్యాపారుల అడిగిన ధరకు విక్రయించాల్సిన దుస్థితి ఏర్పడింది. కనీస మద్దతు ధర అందక రైతులు ఎకరాకు రూ. ఏడు వేల నుంచి రూ.10 వేలు నష్టపోయారు. ఈ నేపథ్యంలో ఈ క్రాప్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయడానికి జిల్లా అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

కృష్ణా తీరంలో 'విజయవాడ ఉత్సవ్'

క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి 'విజయవాడ ఉత్సవ్' పేరుతో కర్టెన్ రైజర్ కార్యక్రమాన్ని పోరంకి మురళీ రిసార్ట్స్‌లో ఆదివారం నిర్వహించారు. ముందుగా సొసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ పేరుతో నిర్వహిస్తున్న విజయవాడ ఉత్సవ్‌కు సంబంధించిన ఎవి వీడియోను ఎంపి ఆవిష్కరించారు. అనంతరం లోగోను సినీనటులు సంయుక్త మీనన్, దివి, మానస వర్షిణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ విజయవాడ వైభవం దేశమంతా తెలిసేలా చేయడానికే విజయవాడ ఉత్సవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విజయవాడలో పెద్ద వ్యాపారులు పెట్టి ఉద్యోగాలు ఇవ్వడానికి ఈ ఉత్సవ్ వేదిక కావాలన్నారు. అవ్వాలి' అని ఎంపి కేశినేని శివనాథ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్‌లు, ఎమ్మెల్యేలు తంగిరాల సౌమ్య, బొండా ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), బోడే ప్రసాద్, కెడిసిసి బ్యాంక్ ఛైర్మన్ నెట్టెం రఘురామ్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, ఏపీ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్, ఏపీ నాటక అకాడమి ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, ఏపీ స్టేట్ బిల్డింగ్ వర్కర్స్ ఛైర్మన్ గొట్టిముక్కల రఘురామరాజు, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధులు నాగుల్ మీరా, బుద్దా వెంకన్న, సొసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ తరువున ముత్తవరపు మురళీకృష్ణ, విజయ డైరీ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

యూరియాపై ఆందోళనొద్దు

పాటు వరి పంట వేసే ముందు ఎరువుల రహిత సేద్యం చేపట్టాలన్నారు. ఇదివరకు జీలుగ వేసే వారని, అలా కాకుండా 20 లేదా 30 రకాల విత్తనాలను చల్లి పంటలు పండిస్తే భూసారం పెరుగుతుందన్నారు. దాంతో రైతుకు ఆదాయం పెరగడమే కాకుండా ఎరువులు, నత్రజని వంటివి అవసరం లేదన్నారు. అనంతరం కలెక్టరేట్లో యూరియా స్థితిగతులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ కృష్ణాజిల్లాలో రైతులకు అవసరమైన 12 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరాకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సాగు చేసిన వరి పంట ఆధారంగా ఎక్కడెక్కడ మొదట అవసరముందో గుర్తించి ప్రాధాన్యతపరంగా యూరియా సరఫరా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.పద్మావతి, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ మురళీ కిషోర్, ఉయ్యూరు ఆర్డీఓ బిఎస్ హేలా షారోన్, డిఎల్‌డిఓ రాజేష్, వ్యవసాయ శాఖ ఏడి మనిధర్, స్వర్ణలత, ఏవో శాంత, మండల వ్యవసాయ అధికారి శివ నాగరాణి, వీఏఏ షబానా, ఆకులమన్నాడు గ్రామ సర్పంచ్ ఎండి రఫీ, సొసైటీ ఛైర్మన్ ఏ శివాజీ, కార్యదర్శి పెన్నేరు రామకృష్ణ, పామర్రు యార్డ్ ఛైర్మన్ జన్ను శోభన్ బాబు, తాసిల్దార్ రవికాంత్, ఎంపీడీవో జ్యోతి, ఆర్ఐ రాము, వీఏఏ సుష్మ, పలువురు రైతులు పాల్గొన్నారు.

సమృద్ధిగా ఎరువులు : కలెక్టర్

ప్రజాశక్తి-మైలవరం, ఇబ్రహీంపట్నం, కంచికచర్ల

రైతులకు ఇబ్బంది లేకుండా నిరంతర పర్యవేక్షణతో యూరియా, ఇతర ఎరువులను ప్రభుత్వం అందుబాటులో ఉంచుతుందని, అన్నదాతలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నదాతలకు భరోసా కల్పించారు. ఆదివారం జిల్లా వ్యాప్తంగా గ్రామగ్రామాన అగ్రికల్చర్ అవుట్‌రీచ్ (జన జాగృతి) కార్యక్రమం జరిగింది. రెవెన్యూ, వ్యవసాయ, ఉద్యాన, సహకార, మార్క్‌ఫెడ్ తదితర శాఖల అధికారుల పర్యవేక్షణలో క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికీ వెళ్లి ఎరువులపై అవగాహన కల్పించారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి, ఇబ్రహీంపట్నం మండలం ఈలప్రోలు, కంచికచర్ల మండలం చెవిటికల్లు, మైలవరం మండలం చంద్రగూడెం, నందిగామ మండలం ఐతవరం, పెనుగంచిప్రోలు మండలం కొనకంచి, జగ్గయ్యపేట మండలం బండిపాలెం తదితర గ్రామాల్లో కలెక్టర్ పర్యటించి అన్నదాతలతో మాట్లాడారు. ఆయా ప్రాంతాల్లో ఎరువుల సరఫరా తీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్నదాతల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందన్నారు. అవుట్‌రీచ్ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ, ఉద్యాన తదితర శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది ఇంటింటికీ వెళ్లి సమీపంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం, అక్కడ అందుబాటులో ఉన్న ఎరువులు, వచ్చే వారంలో వచ్చే ఎరువుల వివరాలు తదితరాలకు సంబంధించిన సమాచారాన్ని వివరించడంతో పాటు పంట దశ ప్రకారం వినియోగించాల్సిన ఎరువుల మోతాదు, నానో యూరియా ప్రయోజనాలను కూడా వివరిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో పటిష్ట ప్రణాళిక ప్రకారం సజావుగా యూరియా, ఇతర ఎరువుల సరఫరా జరుగుతోందని, అవసరానికి అనుగుణంగా ఎరువులు పంపిణీ చేస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కే.బాలాజీప్ప, కంచికచర్ల తాసిల్దార్ జి.నరసింహారావు, ఆర్ఐ వెంకట్, సొసైటీ అధ్యక్షులు గోగులకుంట రామకృష్ణ పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

సీతారాం ఏచూరికి నివాళి

విజయవాడ: సిపిఎం అగ్ర నాయకులు సీతారామ్ ఏచూరి ప్రథమ వర్ధంతి సభ మొగల్‌రాజపురంలోని సిపిఎం కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. తొలుత ఏచూరి చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ ఏచూరి గొప్ప మార్క్సిస్ట్ సిద్ధాంత వేత్త, తాత్విక వేత్త, పార్లమెంటేరియన్ అని కొనియాడారు. పార్టీ సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజా సమస్యలపై పోరాడటమే ఏచూరికి అర్పించే నివాళి అని అన్నారు. విద్యుత్ భారాలపై పెద్దఎత్తున ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ప్రజా నాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ ప్రజల పక్షాన, మతతత్వ విధానాల మీద ఏచూరి గట్టిగా పోరాడారన్నారు. ఈ సభలో సీనియర్ నాయకులు కుంటేటి చిన్నా, మురహరి, తూర్పు నగర కమిటీ సభ్యులు స్టాలిన్, దావులూరి శ్రీనివాసరావు, ధూపం శివకుమార్, శేషుకుమారి తదితరులు పాల్గొన్నారు



మాట్లాడుతున్న సిపిఎం నాయకులు బాబూరావు

9న రైతుల సమస్యలపై ధర్నా

ప్రజాశక్తి - విజయవాడ సిటీ

ఈ నెల 9న వైసిపి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై అన్ని ఆర్డీఓ కేంద్రాల వద్ద ఆందోళనలు చేపట్టనున్నట్లు మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక బ్రాహ్మణ వీధిలోని వైసిపి విజయవాడ పశ్చిమ కార్యాలయంలో ఆదివారం ఆయన అన్నదాత పోరు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, వైసిపి పశ్చిమ కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, రైతులు చెందుతున్న ఆవేదనపై వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ గళం విప్పే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా 9న యూరియా, ఎరువుల కొరత పైన ప్రతి ఆర్డీఓ కార్యాలయాల వద్ద ఆర్డీఓ కు వినతిపత్రం అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, వైసిపి శ్రేణులు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు.

నేటి నుండి లేపాక్షి హస్తకళల ప్రదర్శన

విజయవాడ: భారతీయ హస్తకళల వైభవాన్ని ప్రతిబింబించేలా గాంధీ శిల్ప్ బజార్, లేపాక్షి హస్తకళల డిజైన్ పోటీ ప్రదర్శన విజయవాడలోని అమ్మ కల్యాణ మండపంలో ఈ నెల 8 నుంచి 12వ తేదీ వరకు నిర్వహించనున్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న దాదాపు నలభై మంది నిపుణ శిల్పులు, వృత్తిదారులు తమ హస్తకళలతో ఈ ప్రదర్శనలో పాల్గొనున్నారు. కలప చెక్క వస్తువులు, క్రోషే లేసు, తంజావూరు చిత్రాలు, తోలుబొమ్మలు, రగ్గులు, కృత్రిమ నగలు వంటి సంప్రదాయ కళావస్తువులు ఈ బజార్‌లో ఆకట్టుకోనున్నాయి. ఈ కార్యక్రమం ద్వారా కళాకారులకు అమ్మకాలు పెరగడంతో పాటు యువతరానికి భారతీయ కళా వారసత్వం పరిచయం కానుంది. కొండపల్లి బొమ్మలు, ఎటికొప్పాక బొమ్మలు, కలప చెక్క వస్తువులు, తోలుబొమ్మలు, కలంకారి ముద్రణ వంటి ఐదు విభాగాల్లో సృజనాత్మక కృతులు ప్రదర్శించనున్నారు. నిపుణుల కమిటీ ద్వారా ఉత్తమ కృతులను ఎంపిక చేసి బంగారు, వెండి, కాంస్య పతకాలు ప్రదానం చేస్తారు. అంతేకాకుండా మొత్తం రూ. 2.5 లక్షల నగదు బహుమతులు విజేతలకు అందజేయనున్నారు. ప్రదర్శన ప్రతిరోజూ ఉదయం 11 నుండి రాత్రి 9 గంటల వరకు, ఆదివారాలు, ప్రభుత్వ సెలవులు సహా అందరికీ అందుబాటులో ఉంటుందని, 12వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు బహుమతి ప్రదానోత్సవం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

సర్కారు బడుల్లో తగ్గిన ప్రవేశాలు

ఆగస్టు నెలాఖరుతో పాఠశాలల్లో అడ్మిషన్ల ప్రక్రియ ముగిసింది. జిల్లాలో గతంలో ప్రతి ఏడాది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేవారు. ఇటీవల కాలంలో ఏటా ఈ సంఖ్య తగ్గుతూ వస్తోంది. అలాగే బడి మధ్యలో మానేసిన వారి సంఖ్య కూడా పెరుగుతూ వస్తుంది. గతేడాది కంటే ప్రైవేటు కార్పొరేట్ స్కూళ్లో చేరిన వారి సంఖ్య ప్రతి ఏడాది పెరుగుతూ వస్తుంది. గత విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో 1,15,591 మంది ఉండగా, ఈ ఏడాది ఆ సంఖ్య 1,09,350కి పడిపోవడంతో 6,241 మంది విద్యార్థుల తగ్గుదల నమోదైంది. ఇందులో 1 నుంచి 5వ తరగతిలో 4,581 మంది, 6 నుంచి 10వ తరగతిలో 1,660 మంది తగ్గారు.

విద్యా సంస్కరణల పేరుతో గత వైసిపి ప్రభుత్వం, ప్రస్తుత కూటమి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల వల్ల ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యం అవుతున్నాయి. ముఖ్యంగా పాఠశాలల విలీనం వల్ల గ్రామాల్లో చాలా చోట్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు మూతపడ్డాయి. 3, 4, 5 తరగతులను కిలోమీటర్ల అవతల పాఠశాలలకు పంపడం వల్ల అక్కడ 1, 2 తరగతులే మిగులుతున్నాయి. దీంతో 1, 2 తరగతుల విద్యార్థుల సంఖ్య 10 నుంచి 15లోపే ఉండటంతో అవి ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారుతున్నాయి. దీంతో పాఠశాలలకు పంపేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు సుముఖత వ్యక్తం చేయడం లేదు. మరోపక్క పథకాలు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు కూడా అమలు చేయడంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య అమాంతంగా పడిపోతోంది. ఆ డబ్బులతో ప్రైవేటు పాఠశాలల్లో చదివించుకోవచ్చనే భావన తల్లిదండ్రుల్లో ఏర్పడుతోంది. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది రకాల పాఠశాలల విధానం పెట్టడంతో తరగతుల విలీనం అయ్యాయి. దీంతో దూరంగా ఉన్న పాఠశాలలకు పిల్లలను పంపలేక పోతున్నారు తల్లిదండ్రులు. ఇలా పేద పిల్లలకు విద్యను దూరం చేస్తున్నాయి. మరో వైపు ప్రైవేట్ యాజమాన్యాలు బస్సు పెట్టి మరీ తమ పాఠశాలల్లో చేర్పుకుంటున్నాయి. దీంతో ప్రభుత్వ పాఠశాలలో చేరే విద్యార్థులు కంటే ప్రైవేట్ పాఠశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య ప్రతి ఏటా పెరుగుతోంది. మరో వైపు ఉపాధ్యాయులకు బోధనకంటే బోధనేతర పనులు అప్పగిస్తూ విద్యార్థులకు బోధన చేయనీయకుండా చేస్తుంది ప్రభుత్వం. సంస్కరణల పేరుతో విద్యా వ్యతిరేక విధానాలు అవలంబించడంతో పేదలకు విద్య దూరం అవుతోంది.

19 నుండి ఇన్‌స్టామార్ట్ సేల్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

షాపింగ్ పరంగా సౌలభ్యానికి సంబంధించిన అపూర్వమైన వేడుకలో భాగంగా, ఇన్‌స్టామార్ట్, తమ ప్రారంభ వార్షిక మెగా సేల్, ఈ నెల 19 నుండి ప్రారంభిస్తున్నట్లు సంస్థ ప్రతినిధి కె.ఈశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. అత్యంత వేగవంతమైన అమ్మకం అయిన ఇన్‌స్టామార్ట్ క్విక్ ఇండియా మూవ్‌మెంట్ 2025ను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ అమ్మకం, కొనుగోలుదారులకు వేగవంతమైన డెలివరీతో పాటుగా ఉత్తేజకరమైన ఆఫర్‌లను సైతం అందిస్తుంది అని తెలిపారు. ఈ సేల్ ఈ నెల 19 నుండి 28 వరకు ఇన్‌స్టామార్ట్ యాప్, స్విగ్గీ యాప్ రెండింటిలోనూ అందుబాటులో ఉండనుంది అని అన్నారు.. ఈ సేల్ కాలంలో కస్టమర్లు 50-90 శాతం తగ్గింపుతో భారీ రాయితీలను అందిస్తుందని అన్నారు.

సకాలంలో యూరియా అందిస్తాం

ప్రజాశక్తి-వత్సవాయి

రైతులకు యూరియాను సకాలంలో అందిస్తామని, ఎవరూ అధైర్య పడొద్దని తహశీల్దార్ శాంతిలక్ష్మి తెలిపారు. మండలంలోని కొనకంచి గ్రామంల్లో ఆదివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ, ఆర్డీఓ బాల కృష్ణ ఆధ్వర్యంలో యూరియా కట్టలను పంపిణీ చేశారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ అదేవిధంగా రానున్న రోజుల్లో యూరియా కొరత ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట అసిస్టెంట్ డైరెక్టర్ భవాని, వ్యవసాయ శాఖ అధికారి రామ సుబ్బారెడ్డి, రెవిన్యూ సిబ్బంది అగ్రికల్చర్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు యూరియా పంపిణీ

ప్రజాశక్తి - రెడ్డిగూడెం

మండల పరిధిలోని శ్రీరాంపురం, ముచ్చినపల్లి పిఎసిఎస్ కు ఆదివారం రాత్రి 25మెట్రిక్ టన్నులు యూరియా వచ్చి యున్నదని పిఎసిఎస్ అధ్యక్షులు నాదెళ్ల చెన్నకేశవరావు తెలిపారు. సోమవారం ఉదయం 10 గంటల నుండి రైతులు అందరికి ఇవ్వడం జరుగుతుందనీ, రైతులు వారి ఆధార్ కార్డు, పట్టాదారు పాసుబుక్ జిరాక్స్ లు తీసుకొచ్చి ఎరువులు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ చొరవతో రైతులందరికీ క్రమపద్ధతిలో అందచేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.



రేషన్ మాఫియాకు అడ్డే లేదా...!

- రేషన్ దుకాణాల నుంచే నల్లబజారుకు తరలుతున్న బియ్యం
- రాత్రివేళల్లో గుట్టుచప్పుడు కాకుండా తరలింపు



రేషన్‌బియ్యం పటుకున్న అధికారులు (ఫైల్)


ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : పేదలకు కేటాయించిన రేషను బియ్యాన్ని వారి పేదరికాన్ని అనుకూలంగా చేసుకునే ముఠాలు కాజేస్తున్నారు. దీనితో ప్రభుత్వ పౌర సరఫరాల శాఖకు చెందిన రేషను దుకాణాల్లో రేషను బియ్యానికి రెక్కలు వస్తున్నాయి. మండలంలోని కొన్ని రేషను దుకాణాల్లో బియ్యానికి బదులుగా సొమ్మును లబ్ధిదారులకు రేషను దుకాణదారులు అంటగడుతున్నారు. దీనితో రేషను దుకాణాలు కాస్త...వ్యాపార కేంద్రాలుగా మారిపో యాయని పలువురు ముక్కు వేలు వేసుకుంటున్నారు.

గుడ్లవల్లేరు మండలంలో 42 రేషను దుకాణాలు ఉన్నాయి. కేజీ రేషను బియ్యాన్ని రూ.12కు కొనుగోలు డిపోదారులే కొనుగోలు చేస్తున్నారు. వినియోగదారుడు కొంచెం గడ్డుగా ఉంటే...కిలో రూ.15కు కూడా కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. ఈ దందా అంతా ఒక సిండికేట్ ద్వారా దుకాణదారులతో అమలు పరుస్తున్నారని తెలిసింది. రేషను బియ్యం పక్కదారి పడుతున్నా... పీడీఎస్ అధికారులు ఆమ్యామ్యాల మత్తులో జోగుతున్నారు. పౌరసరాఫరాల శాఖ ద్వారా నెల నెలా ఈ రేషన్ దుకాణాల కు బియ్యం స్రరఫరా చేస్తున్నారు. బియ్యం చేతిలో ఉండే సరికి రేషన్ డీలర్లు కొంతమంది వినియోగదారులకు బియ్యంకు బదులుగా నగదు ఎరవేస్తున్నారు. రేషన్ మాఫియాకు ప్రభుత్వం అడ్డుకట్ట వేయాలని ప్రయత్నించినా రేషన్ బియ్యం అక్రమ రవాణాకు మాత్రం అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. బయో మెట్రిక్ ద్వారా వేలిముద్ర వినియోగదారులకు బియ్యంకు బదులుగా నగదు ఇస్తున్నారు. రేషను షాపుల నుంచి నల్ల బజార్లకు అడ్డూ అదుపు లేకుండా బియ్యం చేరుతుందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. లబ్దిదారులకు మాయమాటలు చెప్పి ఒప్పించి వారి ఆమోదంతోనే బియ్యాన్ని కాజేస్తున్నారు. కార్డుదారుల బయోమెట్రిక్ పగడ్బందీగా తీసుకొనే నగదు ఇస్తున్నారు. బియ్యం పక్కదారి పట్టిస్తున్న వ్యాపారుల ఆగడాలకు అడ్డుకట్ట పడడం లేదు. వినియోగదారుల నుంచి లారీల కొద్దీ కొనుగోలు చేస్తున్న బియ్యంను రేషన్ డీలర్లు రాత్రివేళ గుట్టు చప్పుడు కాకుండా బయటకు తరలిస్తు న్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. కొందరు డీలర్లే రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్న చర్యతో అందరు డీలర్లకు తలవంపులు తెస్తోంది. రేషన్ బియ్యం వ్యాపారం డీలర్లకు మూడు పువ్వులు ఆరు కాయలుగా మారిందని వినియోగ దారులు ఆరోపిస్తున్నారు. పేదల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వాలు ఉచితంగా రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేస్తున్న బియ్యం పక్కదారి పడుతున్నాయి. గతంలో కొందరు రేషన్ బియ్యం దళారులకు విక్రయించి నగదు తీసుకునేవారు. ప్రస్తుతం ఆ పద్ధతులు మారిపోయాయి. రేషన్ దుకాణాల వద్దనే బియ్యం దందా బాహాటంగా నిర్వహిస్తున్నారు.


అవనిగడ్డలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

'అన్నదాత పోరు' పోస్టరు ఆవిష్కరణ

ప్రజాశక్తి-అవనిగడ్డ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ నెల 9వ తేదీన జిల్లా కలెక్టరేట్ వద్ద చేపట్టనున్న రైతు పోరు కార్యక్రమానికి సంబంధించిన వాల్పోస్టర్లను వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ఆవిష్కరించారు. ఆదివారం పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు సింహాద్రి వెంకటేశ్వరరావు, అవనిగడ్డ జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, రాష్ట్ర ప్రచార విభాగం కార్యదర్శి గాజుల జయగోపాల్, జిల్లా బూత్ విభాగం అధ్యక్షులు మద్ది వెంకటనారాయణ, మండల పార్టీ ఉపాధ్యక్షులు గార్లపాటి గోపి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** ఈనెల 9వ తేదీన అన్నదాత పోరుబాటకు అందరూ సిద్ధం కావాలని పమిడిముక్కల వైయస్సార్ పార్టీ ప్రధాన కార్యదర్శి గొరిగిపూడి బుజ్జి అన్నారు. ఆదివారం మండలంలోని మేడూరు గ్రామంలోని మాట్లాడుతూ రైతులకు కూటమి ప్రభుత్వం యూరియా సరఫరా చేయకుండా బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తోందన్నారు. దీనిపై అన్నదాత పోరుబాట 9వ తేదీన మండల కేంద్రంలో వైసిపిశ్రేణులతో అన్నదాత పోరుబాట నిర్వహిస్తున్నట్లు , మాజీ ఎంఎల్‌ఎ కైలే అనిల్ కుమార్ కూడా పాల్గొంటా రన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** ఈనెల 9వ తేదీన ఆర్డీవో కార్యాలయం వద్ద రైతులందరితో కలిసి రైతు సమస్యలపై వినతిపత్రాన్ని అందజేస్తునట్లు జిల్లా అధికార ప్రతినిధి ఎంవి నారాయణరెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక రాజేంద్రనగర్‌లోని వైసిపి కార్యాలయంలో అన్నదాత పోరు పోస్టరును ఆవిష్కరించారు. నందివాడ మండల ఎంపిపి పెయ్యల ఆదాం, జిల్లా కార్యదర్శి కందుల నాగరాజు, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.కె అలీసాహెబ్ (బాజీ), నాయకులు చుండూరు శేఖర్, గంటా శ్రీనివాసరావు, చింతాడి నాగూర్ పాల్గొన్నారు.


గుడివాడలో...

15న ధర్నాను జయప్రదం చేయాలి



ప్రజాశక్తి-ఉంగుటూరు : భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరణకోసం ఈనెల 15న జరిగే చలో కమిషనరేట్ ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కృష్ణా జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజనాల సురేష్ అన్నారు. మండలంలోని మానికొండ గ్రామంలో వ్యవసాయకార్మిక సంఘం నాయకులు అజ్మీరా వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్మాణ కార్మిక సంఘం విస్తత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సురేష్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తామని యధావిధిగా సంక్షేమ పథకాలు అందిస్తామని నమ్మ బలికిన కూటమి ప్రభుత్వం నిర్మాణరంగ కార్మికుల సమస్యలపై నోరెత్తడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో సిఐటియు నాయకులు మహ్మద్ అబ్దుల్ బారీ, రామరాజు, గ్రామ కమిటీ నాయకులు ఏసుబాబు, నాగేశ్వరరావు, నజీర్, కోటివర్ధన్, కమలాకర్, తంబి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పంచకర్ల రంగారావు

22న ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-మోపిదేవి : మండల కేంద్రమైన మోపిదేవిలో ఆదివారం కౌలు రైతు సంఘం సమావేశం జరిగింది. మండల కౌలు రైతు సంఘం నాయకులు కర్ర వెంకటేశ్వరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా జిల్లా కౌలు రైతు జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో సెప్టెంబరు 22 విజయవాడలో జరిగే కౌలు రైతు ధర్నాలో కౌలు రైతులు అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా కౌలు రైతులందరికీ 20,000 రూపాయలఆర్థిక సహాయం చేయాలని, కౌలు చట్టం మార్చాలని, గత ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టాల్లో మార్పులు తేవాలని, అసెంబ్లీ సమావేశాల్లో దీనిపై సమగ్ర చర్చ జరిపి కౌలు రైతులకు రుణాలు భూ యజమానితో సంబంధం లేకుండా రుణాలు అందించాలని తెలిపారు. మండల రైతు సంఘం నాయకులు మండల కార్యదర్శి మరిదు సురేష్ బాబు, బెజవాడ నాగేశ్వరరావు, మద్దాల వెంకటేశ్వరరావు, కర్ర వెంకటేశ్వరరావు, సింగోతు ఏడుకొండలు, కొమ్ము జయరావు, తాత వెంకటేశ్వరరావు పాల్గొన్నారు

నేడు కలెక్టరేట్‌లో 'మీకోసం'

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : కలెక్టరేట్ సమావేశ హాలులో సోమవారం ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక -మీకోసం కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాల యాల్లో కూడా మీకోసం జరుగు తుందని అర్జీదారులు ఫిర్యాదు లను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో అందజే యవచ్చన్నారు.

ఆలయాల అభివృద్ధికి విరాళం


ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : గుడ్లవల్లేరు శ్రీరమా సహిత సత్యనారాయణ స్వామివారి దేవస్థానం, శ్రీ గంగానమ్మ తల్లి ఆలయాల పునర్నిర్మాణ పనులకు పొట్లూరి వెంకటేశ్వరరావు, జయప్రదా దేవి స్మారకార్థం కుమారుడు శ్రీనివారరావు రూ.51,116 అందించారు. ఈ విరాళాన్ని గుడ్లవల్లేరు ఎస్ఈఆర్ఎమ్ విద్యా సంస్థల చైర్మన్ వల్లభనేని వెంకట్రావుకు అందజేశారు. ఏఎంసీ చైర్మన్ పొట్లూరి రవి, నెహ్రూ పశువుల సంత కమిటీ చైర్మన్ వల్లభనేని సుబ్బారావు, కార్యదర్శి ఈడ్పుగంటి ఉమా, డైరెక్టర్లు వల్లభనేని బుడ్డిబాబు తదితరులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్లు అరెస్ట్

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్(గన్నవరం) : బాపులపాడు మండలం వీరవల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో సీతారాంపురం గ్రామంలో రహస్యంగా ఒక ఇంట్లో జోదమా డుతున్న నలుగురు యువకులను ఆదివారం వీరవల్లి ఎస్సై శ్రీనివాస్ పట్టుకున్నారు. వారి నుంచి 26,530 నగదు, సెల్ఫోన్లో స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

ప్రజాశక్తి - గుడివాడ : మద్యానికి బానిసలై గొడవ లకు వెళ్ళి రౌడీషీటర్లుగా మారి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని, రౌడీషీటర్ అనే పదాన్ని తొలగిం చుకునేలా ఉండాలని రూరల్ ఎస్.ఐ చంటిబాబు తెలిపారు. ఆదివారం స్థానిక తాలుకా పోలీసు స్టేషన్‌లో స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లుతో మాట్లాడుతూ రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలన్నారు.



రామలింగారెడ్డి మృతికి నివాళి

ప్రజాశక్తి - గుడివాడ : వైసీపీ నాయకులు గాదిరెడ్డి రామలింగారెడ్డి ఆకస్మిక మరణం పార్టీకి తీరని లోటని మాజీ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అన్నారు. ఆదివారం రూరల్ మండలంలోని లింగవరంలో మాజీ సర్పంచ్ గాదిరెడ్డి రామలింగరెడ్డి మృతి చెందడంతో మాజీ మంత్రి కొడాలి నాని వైసిపి నాయకులతో కలసి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయనతో అనుబంధం మర్చిపోలేనిదని, ఆయన కుటుంబంలో నేను ఒకడిని, పిత సమానుడిని కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. పార్టీకి ఆయన చేసిన సేవలు ఏనలేనివని ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట వైపిపి రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశి భూషణ్, నందివాడ ఎంపిపి పెయ్యిల ఆదాం, పట్టణాధ్యక్షుడు గొర్ల శ్రీను, నాయకులు పాలడుగు రాంప్రసాద్, కందుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

592 మందికి ఉచిత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ప్రముఖ గ్యాస్ట్రో వైద్య నిపుణులు డాక్టర్ సి.ఎల్ వెంకటరావు పల్లెల్లో పేద ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్య సేవలను అందిస్తున్నారు. ఆదివారం జిల్లాలోని నలుమూలల నుంచి వచ్చిన 592 మందికి గుడ్లవల్లేరు వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేశారు. గ్యాస్ట్రోఎంట్రాలజీ ఆరోగ్య సమస్యలతో బాధ పడుతున్న రోగులకు డాక్టర్ సి.ఎల్ వెంకటరావు, నేత్ర సమస్యలకు ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి టెక్నీషియన్లు, గుండె, ఊపిరితిత్తుల సమస్యలకు విజయవాడ కామినేని హాస్పిటల్ వైద్యులు తమ సేవలను రోగులకు అందించారు. అనంతరం అవసరమైన రోగులకు డాక్టర్ సి ఎల్ వెంకటరావు చేతుల మీదుగా ఉచిత మందులను పంపిణీ చేశారు.

జెవివి రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : జన విజ్ఞాన వేదిక రాష్ట్ర మహాసభలు జయప్రదం కావాలని కోరుతూ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో విభిన్న ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని రాష్ట్ర సాంస్కృతిక విభాగం నాయకుడు కోటా వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్‌లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద జన విజ్ఞాన వేదిక రాష్ట్ర మహాసభల పోస్టర్ ను ఆదివారం ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయన గరంలోని జిల్లా పరిషత్ సమావేశం మందిరంలో ఈ నెల 13, 14 తేదీల్లో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర 18వ మహాసభలు జరగను న్నాయని చెప్పారు. 2025లో చాలా చారిత్రక ప్రాధాన్యత కలిగిన వివిధ అంశాలపై ఈ మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రముఖ న్యాయవాది, జనవిజ్ఞాన వేదిక ఎన్టీఆర్ జిల్లా కమిటీ సభ్యుడు చింతా నాగరాజు మాట్లాడుతూ దేశం కోసం సైన్స్, ప్రజల కోసం సైన్స్, ప్రగతి కోసం సైన్స్ అనే ప్రధాన ఆశయాలతో గత 40 సంవత్సరాలుగా జనవిజ్ఞాన వేదిక పనిచేస్తుందన్నారు.

యూరియా పంపిణీకి చర్యలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

జగ్గయ్యపేట నియోజకవర్గంలోని ప్రతి రైతుకు సమయానికి ఎరువులు అందేలా పటిష్టమైన చర్యలు చేపడుతున్నట్లు కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్, జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తెలిపారు. ఆదివారం వ్యవసాయ అధికారులతో పట్టణంలోని సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో సుమారు 50 వేల ఎకరాల భూభాగంలో పంటల పెంపకానికి అవసరమైన ఎరువుల సరఫరాను మండలాల వారీగా ప్రణాళికబద్ధంగా అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాము అన్నారు.

'అన్నదాత పోరు' పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి జగ్గయ్యపేట

పట్టణంలోని జగ్గయ్యపేటలో 'అన్నదాత పోరు' పోస్టర్‌ను వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ఆదివారం పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. టీడీపీ కూటమి ప్రభుత్వం రైతుల సమస్యలపై మొద్దు నిద్రపోతుందని, అన్నదాతలపట్ల నిర్లక్ష్యంతో ఉన్న ఈ ప్రభుత్వం కళ్లు తెరిపించేందుకు ఈ నెల 9న నందిగామ ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేస్తామని తెలిపారు. యూరియా అడిగితే రైతులను జైల్లో పెడతామంటూ ముఖ్యమంత్రి అనడం సిగ్గుచేటని అన్నారు. యూరియా బ్లాక్ మార్కెటింగ్‌ను అరికట్టి ఎమ్మార్పీకే రైతులందరికీ సక్రమంగా పంపిణీ చేయాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి రాజగోపాల్ చిన్న, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మండవ శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు బూడిద నరసింహారావు, పొన్నం కోటేశ్వరరావు పాల్గొన్నారు.



విస్సన్నపేటలో జెసి పర్యటన

ప్రజాశక్తి-విస్సన్నపేట

ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఇలక్కియా ఆదివారం విస్సన్నపేటలో పర్యటించారు. యూరియా కోసం రైతులు పడుతున్న ఇబ్బందల నేపథ్యంలో ఆమె పర్యటించారు. యూరియా ఎన్ని టన్నులు అవసరమవుతుందో తెలుగుదేశం పార్టీ నాయకులు రాయల సుబ్బారావును అడిగి తెలుసుకున్నారు. అనంతరం విసన్నపేట పెద్ద ఊర చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. చెరువుగట్టు కబ్జా అవుతుందని, చెరువుగట్లు బలహీనపడి వర్షాకాలంలో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, చెరువు గట్టుమీద నిర్మాణాలను తొలగించి రైతులకు న్యాయం చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ పర్యటనలో తాశీల్దార్ కే లక్ష్మీ కళ్యాణి, రెవిన్యూ సిబ్బంది ఊర పెద్ద చెరువు సాగునీటి సంఘ అధ్యక్షులు బిల్లా ఏడుకొండలు, రామవరపు దుర్గా, బిల్లా నారాయణ, బిల్లా వెంకటేశ్వరరావు, కోట పుల్లారావు, కోట శ్రీనివాసరావు, చంద్రశేఖర్, పాల్గొన్నారు.

నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

ప్రజాశక్తి-విజయవాడ

ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించే దిశగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను విజయవాడ నగరపాలక సంస్థ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయంలో కూడా నిర్వహిస్తున్నట్లు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన సమస్యలన్నీ ప్రజలు తమ దగ్గరలోని కార్యాలయంలో సంప్రదించవచ్చని ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఫిర్యాదులను స్వీకరిస్తారని, అధికారులందరూ జోనల్ కార్యాలయలతో పాటు ప్రధాన కార్యాలయంలో కూడా అందుబాటులో ఉంటారని తెలిపారు.

ఉరుకులు...పరుగులు

- యూరియా కొరతతో అన్నదాతల ఇక్కట్లు
- బస్తా యూరియా కోసం గంటలకొద్దీ నిరీక్షణ



నందిగామలోని చీమలపాడు సహకార సంఘం వద్ద బారులు తీరిన రైతులు

ప్రజాశక్తి-ఎ కొండూరు

ఎ కొండూరు మండలంలో సహకార సొసైటీల ద్వారా నిర్వహిస్తున్న యూరియా అమ్మకాలు పట్ల రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రైతులకు అరకొరగానే యూరియా అందిస్తుండడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో 7 సహకార సొసైటీలు ఉండగా ఆ సొసైటీల ద్వారా సహకార రెవెన్యూ వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది దగ్గరుండి యూరియా అమ్మకాలు నిర్వహిస్తున్నారు. రైతులు ఒక యురియా కట్ట కోసం పగలంతా క్యూ లైన్‌లో నిరీక్షించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. రోజంతా క్యూ లైన్‌లో నిల్చున్నా కొంతమందికి ఒక్క యూరియా కట్ట కూడా దొరకడం లేదు. దీంతో రైతులు నిరాశతో వెనుతిరిగిపోతున్నారు. ఆదివారం చీమలపాడు సహకార సొసైటీలో యురియా అమ్మకాలు నిర్వహించగా సహకార సంఘం పరిధిలో ఉన్న చీమలపాడు, కృష్ణారావుపాలెం, రామచంద్రాపురం, కేజీ తండా, కోమటికుంట, పెద్దతండ గ్రామాలకు చెందిన వందలాది మంది రైతులు తరలివచ్చారు. అయితే 550 కట్టలు మాత్రమే రావడంతో వచ్చిన కట్టలు మధ్యాహ్నానికల్లా అయిపోయాయి. అప్పటివరకు క్యూ లైన్‌లో నిలబడిన రైతులు నిరాశతో వెన్నుతిరిగారు. దీనికితోడు పాస్ పుస్తకానికి ఒక కట్ట చొప్పున మాత్రమే ఇస్తుండడంతో రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పాస్ పుస్తకంలో ఐదు ఎకరాలున్నా, పది ఎకరాలున్నా ఒక కట్ట మాత్రమే ఇస్తుండడంతో ఒక కట్టను తామేమి చేసుకుంటామని అధికారులను నిలదీస్తున్నారు. ప్రస్తుతం రైతులు సాగుచేసిన పత్తి, వరి, మొక్కజొన్న, కూరగాయల పంటలతోపాటు ఉద్యానవన పంటలైన మామిడి, జామ, తదితర పంటలకు రెండవ దఫాగా ఎరువులు వేయాల్సిన అవసరం ఉందని, ఆ ఎరువులలో తప్పనిసరిగా యూరియా కలపాలని రైతులు చెబుతున్నారు. ఏ కొండూరు మండలంలో పత్తి 8 వేల ఎకరాలు, వరి 6 ఎకరాలు, పామ్ ఆయిల్ వెయ్యి ఎకరాలు, మిర్చి 600 ఎకరాలు, అపరాలు 600 ఎకరాలు, కూరగాయలు 150 ఎకరాల్లో పంటలు సాగవుతుండగా రైతులు సాగు చేసిన ప్రతి పంటకు కొందరు రెండవ దఫా, మరికొందరు మూడో దఫా ఎరువులు పైర్లకు వేయాల్సిన అవసరం ఉంది. ఇప్పటివరకు బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు ఎరువులు కొనుగోలు చేసిన రైతులు ఇకనైనా తమ కష్టాలు తీరుతాయని ఆశతో ఎదురు చూస్తున్నారు.

యూరియా దొరక్క జిల్లా వ్యాప్తంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారు. బస్తా యూరియా కోసం పంపిణీ కేంద్రాల వద్ద అన్నదాతలు బారులు తీరుతున్నారు. గంటలకొద్దీ పడిగాపులు కాస్తున్నారు. సరుకు తక్కువగా వస్తుండడంతో రైతులకు సరిపడా పంపిణీ చేయలేక అధికారులు చేతులెత్తేస్తున్నారు. అన్నదాతలు అధిక సంఖ్యలో ఎగబడుతుండడంతో పోలీసుల బందోబస్తు మధ్య యూరియా సరఫరా చేస్తున్నారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతో పొలం పనులు చేపట్టి తీరా నాట్లు వేస్తున్న సందర్భంలో కావలసినంత యూరియా సరఫరా కాకపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.

ప్రజాశక్తి - రెడ్డిగూడెం

రెడ్డిగూడెం మండలంలో యూరియా కోసం రైతులు పరుగులు తీస్తున్నారు. కొంత కాలంగా యూరియా కొరత లేదని చెప్పుకొస్తున్న అధికారులు ఆదివారంనాడు రెడ్డిగూడెం పిఎసిఎస్ వద్ద రైతులు పడిన ఇబ్బందులు చూస్తే ఇట్టే అర్ధమవుతుంది. రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయలేక ఉన్న దానితో సరిపెట్టి చేతులు ఎత్తేశారు. ఎకరానికి 15 కిలోలు మాత్రమే వాడుకోవాలని అధికారులు చెబుతున్నారు. ఆదివారం ఉదయం నుంచి రెడ్డిగూడెం పిఎసిఎస్ వద్ద యూరియా కోసం రైతు బారులుతీరారు. భారీ సంఖ్యలో రైతులు తరలిరావడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు.

ఎకరాకు 30 కిలోలివ్వాలి

- మాధవరెడ్డి, రైతు సంఘం నాయకులు



గతంలో పశువుల ఎరువులతో భూమి సారవంతంగా మారేది. దాంతో మొదటి విడత కనీసం 30 కిలోల యూరియా అవసరం ఉంటుంది. ఇలా మూడు విడతలుగా వరి పంటకు యూరియా అవసరం ఉంటుంది. ఇప్పుడు ప్రతి పంటకూ యూరియా అవసరం ఏర్పడింది. కేంద్ర ప్రభుత్వం యూరియా దిగుమతులు తగ్గించడం వలన ఆ ప్రభావం రాష్ట్రాలపై పడింది. యూరియా కొరతకు కూటమి ప్రభుత్వం బాధ్యత వహించాలి.

ప్రభుత్వమే బాధ్యత వహించాలి

-ఉయ్యూరు సత్యనారాయణ రెడ్డి, వైసిపి రైతు విభాగం



యూరియా కొరతకు పూర్తిగా ప్రభుత్వం భాధ్యత తీసుకోవాలి. ఎన్నడూ లేని విధంగా యూరియా కొరత ఏర్పడింది. అరకొర యూరియా అందించి ప్రభుత్వం చేతులు దులుపుకోవడం సరికాదు.

కలెక్టర్ వచ్చినా యూరియా కష్టాలు తప్పలేదు

ప్రజాశక్తి - తిరువూరు

రైతులకు యూరియా కష్టాలు తప్పటం లేదు. గురువారం కలెక్టర్ లక్ష్మీశా తిరువూరు, ఏ.కొండూరులోని గ్రోమోర్ ఎరువుల దుకాణాలను పరిశీలించి ఎరువుల కొరత ఉండదని, ఇబ్బందులు తొలగించటానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందని రైతులకు చెప్పారు. ఆదివారం జాయింట్ కలెక్టర్ ఇలక్యా తిరువూరు, గంపలగూడెం, విస్సన్నపేట మండలాల్లోని కొన్ని సొసైటీలో యూరియా సరఫరాను పరిశీలించారు. పాస్‌బుక్ ఒక యూరియా కట్ట ఇస్తే మూడు ఎకరాలున్న తమకు ఎలా సరిపోతుందని రైతులు జెసికి విన్నవించారు. దీనికి జెసి స్పందిస్తూ మరో మూడు రోజుల్లో సొసైటీలకు యూరియా వస్తుందని, అందరికి ఇస్తామని రైతులకు తెలిపారు. యూరి యాకు బదులు నానో మందును పిచికారి చేసుకోవాలని తెలిపారు. రైతులు మాత్రం నానో పై ఆసక్తి చూపటం లేదు. యూరియా సకాలంలో వేయకపోతే పంట ఎదుగుదల ఉండదని, ఫలితంగా దిగుబడి తగ్గిపోతుందని, పెట్టిన పెట్టు బడులు కూడా రావని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం మల్లెల సొసైటీలో 445, టేకులపల్లి సొసైటీలో 550, లక్ష్మీపురం సొసైటీలో 333, ముష్టికుంట్ల సొసైటీలో 222 యూరియా కట్టలు రైతులకు విక్రయించారు. వచ్చిన రైతులకు సొసైటీ కార్యదర్శులు, సిబ్బంది కూపన్ల ప్రకారం పోలీసుల సమక్షంలో అందజేశారు. జేసి వెంట ఆర్డీఓ మాధురి, ఏవో పద్మ ఉన్నారు.



తిరువూరలో కూపన్లు రాయించుకుంటున్న రైతులు

ఫిర్యాదు తీసుకోవాలని పోలీసు స్టేషన్ ఎదుట ధర్నా

ప్రజాశక్తి-కంచికచర్ల

కంచికచర్ల మండలం పరిటాల గ్రామంలో వినాయక నిమజ్జనం నేపథ్యంలో ఇరుగు వర్గాల మధ్య ఘర్షణకు సంబంధించి ఏకపక్షంగా తమపైనే కేసులు నమోదు చేశారని, తమ ఫిర్యాదుపై కూడా కేసులు నమోదు చేయాలంటూ మరో వర్గం ఆదివారం రాత్రి కంచికచర్ల పోలీస్ స్టేషన్ ఎదుట రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు. విగ్రహా నిమజ్జనం సందర్భంగా రాళ్ల రువ్విన సంఘటనలో పలువురు గాయపడిన సంగతి విధితమే. ఈ ఘటనకు సంబంధించి ఏసిపి ఇచ్చిన హామీ మేరకు శనివారం రాత్రి రాళ్ల రువ్విన ఘటనకు చెందిన ఏడుగురు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించి ఐదుగురు వ్యక్తులను పోలీసులు ఇప్పటికే అదుపులోకి తీసుకున్నారు. అయితే ప్రత్యర్థి వర్గం వారు తమను అవమానించారంటూ ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేయకపోవడంతో ఆ వర్గానికి చెందిన పలువురు



మహిళలు వ్యక్తులు ఆదివారం రాత్రి పోలీస్ స్టేషన్ వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. తాము ఇచ్చిన ఫిర్యాదులు కూడా తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కంచికచర్ల పోలీస్ స్టేషన్ ముందు నిరసన కొనసాగిస్తున్నారు. నందిగామ ఏసీపీ బాలగంగాధర్ తిలక్, కంచికచర్ల సిఐ డి చవాన్, తదితరులు ఆందోళన చేస్తున్న వారితో చర్చలు జరుపుతున్నారు. మరో వర్గంపై కూడా కేసులు నమోదు చేసేందుకు పోలీసులు రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది.

బాధితుడికి న్యాయం చేయాలి

ప్రజాశక్తి- నందిగామ

అనాసాగరంలో తాటి వెంకటనారాయణ ఇంటిలో చోరీ చేసిన నిందితులపై పోలీసులు వెంటనే చర్యలు తీసుకొని, సొమ్మును స్వాధీనం చేసుకొని బాధితులకు సత్వరమే అందజేసి న్యాయం చేయాలని నందిగామ పట్టణ పోలీసులను సీనియర్ సిటిజన్ షేక్ సైదా విజ్ఞప్తి చేశారు. ఆదివారం నందిగామలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనాసాగరంకు చెందిన తాటి వెంకటనారాయణ తండ్రి తాటి పిచ్చయ్య 2024 జూన్ 13న తాడేపల్లిగూడెం వెళ్లి తిరిగి 18వ తేదీ వచ్చి చూసుకోగా ఇంటిలో దొంగలు పడి బంగారం, నగదు దోచుకెళ్లారు. దొంగతనం జరిగి సంవత్సరం గడిచినా కేసులో ఎలాంటి పురోగతి లేదన్నారు. చోరీకి పాల్పడిన వారిపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు.

యూరియా కోసం పడిగాపులు



ప్రజాశక్తి-చల్లపల్లి : యూరియా అందుబాటులో ఉండి రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ప్రభుత్వాధికారులు చేస్తున్న ఆర్భాటపు ప్రకటనలో నిజం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. సకాలంలో యూరియా అందకపోవటంతో ఆశించినమేరకు పంట దిగుబడులు రావని రైతులు ఆందోళన ఆందోళన చెందుతున్నారు. సాగు మొదలై మూడు నెలలు కావస్తున్నావ్ పంట ఎదుగుదల లేదని రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారు.యూరియా కొరత లేదని అధికారులు ప్రజాప్రతినిధులు చెబుతున్న సొసైటీల వద్ద రైతులు క్యూలో బారులు తీరి నిలబడుతున్నారు. ఎకరానికి రెండు బస్తాలు యూరియా మాత్రమే వాడమని అధికారులు చెబుతున్న ఒక బస్తా యూరియా కూడా వేయలేకపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు సొసైటీల వద్ద యూరియా కోసం వద్ద పడి గాపులు కాస్తున్నారు. ఆదివారం మండల పరిధిలోని కొత్త మాజేరు పిఎసిఎస్ రైతులకు యూరియా సరఫరా చేస్తున్నారే సమాచారం అందుకున్న రైతులు ఉదయం నుండి సొసైటీ వద్దకు చేరుకొని పడి గాపులు గాశారు. సొసైటీ కి 20. 025 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా కావడంతో గతంలో ఇచ్చిన రైతులకు మరలా ఇప్పుడు యూరియా ఇచ్చేది లేదని అధికారులు తెగేసి చెప్పడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. రాబోవు రెండు రోజుల్లో మరల యూరియా వస్తుందని రైతులందరికీ సర్దుబాటు చేస్తామని సొసైటీ అధికారులు, వ్యవసాయాధికారి కె.మురళీకష్ణ తెలిపారు. 20 ఎకరాల రైతుకు కూడా ఒక కట్ట మాత్రం ఇస్తున్నారని పంట ఎలా సాగు చేయాలని రైతులు, కౌలు రైతులు ప్రశ్నించారు. కౌలు రైతులకు యూరియా ఇవ్వటం లేదని కౌలు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే వ్యవసాయం చేయలేక ఆత్మహత్య చేసుకోవాల్సి వస్తుందని కౌలు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు లేకపోయినా యూరియా ఇవ్వాలని కౌలు రైతుల సంఘం డిమాండ్ చేసింది.

మండలంలో నూటికి 90 శాతం కౌలు రైతులు పంటల సాగు చేయటం జరుగుతుంది. జిల్లాలో యూరియా కొరత నెలకొని ఉంది. గత కొద్ది రోజుల నుండి వ్యవసాయ అధికారులు గ్రోమోర్ సెంటర్ వద్ద, పి ఎ సి ఎస్ ల వద్ద , రైతు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు కలిగిన వారికి మాత్రమే యూరియా ఇస్తున్నారు, జిల్లాలో, మండలంలో కౌలు చేస్తున్న కౌలు రైతులకు కౌలు గుర్తింపు కార్డు పూర్తిస్థాయిలో అందజేయలేదు. ప్రస్తుతం కౌలు రైతులకు యూరియా కావాలంటే ఇటు కార్డు లేక, అటు రైతు పాస్ పుస్తకం ఇవ్వక పోవటంతో కౌలు రైతులకు యూరియా అందక పోవటంతో ఇబ్బందులు పడుతున్నారు. కావున సాగు చేస్తున్న కౌలు రైతులకు యూరియాను అందించి ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతుల సంఘం కృష్ణాజిల్లా నాయకులు యద్దనపూడి మధు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ కరీముల్లా సంయుక్తంగా డిమాండ్ చేశారు.

యూరియా వేయకపోతే దిగుబడి రాదు

తిరుమల శెట్టి ప్రసాద్. కౌలు రైతు



యూరియా సకాలంలో అందకపోవటంతో పంట దిగుబడి తగ్గుతుంది. 15 ఎకరాలలో వరి సాగు చేస్తున్నానని, మొక్క ఎదుగుదల సమయంలో యూరియా వేయకపోతే నష్టపోతాను. అధికారులు చెప్పిన ప్రకారం ఎకరాకు రెండు బస్తాలు చొప్పున యూరియా అందించాలని కోరారు.

యూరియా ఇస్తున్నా... ఎందుకు చాలడం లేదు

- రైతులతో కృష్ణాజిల్లా కలెక్టర్ డికె బాలాజీ

ప్రజాశక్తి-గన్నవరం : యూరియా టన్నులకొద్దీ వస్తుంది.. గ్రామాలకు పంపిస్తున్నాం.. అయినా కొరత అంటున్నారు.. ఎందుకు ఇలా జరుగుతోంది.. అసలేం జరుగుతోంది రైతులు చెప్పాలి- జిల్లా కలెక్టర్ బాలాజీ.

సారూ... వరి వేసిన 20 రోజులకు ఒక కట్ట యూరియా ఎకరాకు వేయాలి. 40 రోజులకు రెండో కట్ట... 60 రోజులకు మూడో కట్ట వేయాలి.. ఇది రెగ్యులర్ గా జరిగే విధానం. మొదటి విడతగా వేయా ల్సిన ఒక కట్ట 40 రోజులైనా వెయ్యలేదు. మా గ్రామా నికి మొదటి విడతగా 2500 కట్టలు కావాలి.. మీరు ఇచ్చింది 500.. ఎక్కడ సరిపోతుంది. 2000 ఎకరాల్లో ఒకకట్ట కూడా వెయ్యలేదు. ఇది కొరత కాదా- రైతులు.

ఇదీ గన్నవరం మండలం పురుషోత్త పట్నం గ్రామంలో ఆదివారం యూరియా సరఫరా పై పరిశీలనకు వచ్చిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీకి రైతులకు మధ్య జరిగిన సంభాషణ. కలెక్టర్ చెబుతూ.. టన్నుల కొద్ది యూరియా గ్రామాలకు వెళుతున్నా.. చాలటం లేదని రైతులు ఆందోళన చెందుతున్న విషయాన్ని తెలుసుకొని క్షేత్రస్థాయిలో వాస్తవాలను పరిశీలించడానికి గ్రామాలకు వస్తున్నట్లు తెలిపారు. ఈ గ్రామానికి మొదటి విడతగానే అవసరమైన యూరియా అందలేదన్న విషయం అర్థమైందని అన్నారు. పలువురు కౌలు రైతులు మాట్లాడుతూ.. యూరియా వెయ్యకపోతే వరి ఆశించిన రీతిలో పండగని చెప్పారు. ఎకరానికి 15 నుంచి 20 వేల రూపాయలు పెట్టుబడి పెడుతు న్నామని, కౌలు కింద 12 బస్తాలు ఇస్తున్నామని, ఈ అవసరాలన్నీ తీరి ఎంతో కొంత మిగలాలంటే ఎకరానికి 40 బస్తాలు పండాలని ఆయన దృష్టికి తెచ్చారు. రైతులు చెప్పిన మాటలు విన్న కలెక్టర్.. ఈ గ్రామంలో రైతులకు అవసరమైన యూరియా సరఫరాకు విడతల వారీగా అయిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చా రు. జిల్లా, డివిజన్ స్థాయి వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులు, ఎంపీడీవో స్వర్ణలత, సర్పంచి మాదల రోహిణి, కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

డిఎస్‌సి ర్యాంకరుకు సత్కారం

ప్రజాశక్తి-అవనిగడ్డ : డీఎస్సీ 2025 ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో 88 మార్కులతో మొదట ర్యాంకు సాధించిన అలపర్తి నరేంద్రను అవనిగడ్డ యుటిఎఫ్ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పి కనకారావు, జిల్లా కార్యదర్శి బీజే గోపాలకృష్ణ ఆధ్వర్యంలో సంఘ కార్యాలయం వద్ద నరేంద్రను పుష్ప గుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ఎన్ శ్రీకాంత్, జిల్లా కార్యవర్గ సభ్యులు కే రాజశేఖర్, మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సింహాద్రి, శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులు పి వీ ఆంజనేయులు, బి గోవర్ధన్ రావు ,తోట శివాజీ తదితరులు పాల్గొన్నారు.



డిఎస్‌సి ర్యాంకును సత్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

సచివాలయ ఉద్యోగులకు న్యాయం చేయాలి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : రాష్ట్రంలో ఉన్న ఒక లక్ష 30 వేలమంది సచివాలయ ఉద్యోగులకు ప్రభుత్వం న్యాయం చేయాలని ఏపీ జెఎసి అమరావతి కష్ణాజిల్లా నాయకులు జి. గోపిచంద్ ఒక ప్రకటనలో కోరారు. సచివాలయ ఉద్యోగులకు న్యాయబద్ధంగా రావలసిన అరియర్స్, రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు, నిర్దిష్టమైన జాబ్ చార్ట్, ప్రమోషన్ ఛానల్‌ను వెంటనే కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వంలో వాలంటీర్లు చేసిన పనులను ఇప్పుడు సచివాలయ ఉద్యోగులతో చేయించడం దారుణమని, ఒక్కొక్క ఉద్యోగిని 4 నుంచి 5 క్లస్టర్ లకు మ్యాప్ చేసి పని చేయించడం వల్ల ఉద్యోగులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురి అవుతున్నారని, ఇంటింటికి సర్వే లు వంటి వాలంటీర్ల జాబ్ చార్ట్ నుంచి సచివాలయ ఉద్యోగులను మినహాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించని పక్షంలో ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు.

గోల్ఫ్ క్లబ్‌కు దేవాలయ భూములు ఇస్తే ఊరుకోం : పేర్ని

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : మచిలీపట్నం గొడుగు పేటలో ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయానికి విజయవాడ శివారు గొల్లపూడిలో ఉన్న భూములను గోల్ఫ్ క్లబ్ కోసం తీసుకునే ప్రయత్నాలు మానుకోవాలని మాజీ మంత్రి పేర్ని నాని ఆరోపించారు. ఆదివారం పాత్రికేయులతో మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి ఆలయానికి చెందిన దాదాపు 40 ఎకరాల భూములను ఓపెన్ ఆప్షన్ ద్వారా కౌలుకు ఇచ్చి తద్వారా వచ్చే ఆదాయాన్ని దేవస్థానానికి వినియోగిస్తుంటా రన్నారు. కొద్ది వారాల క్రితం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ సదరు భూములను గోల్ఫ్ కోర్టు ఎగ్జిబిషన్ గ్రౌండ్ కోసం కేటాయించాలంటూ దేవాదాయ శాఖ కార్యదర్శి కి ప్రతిపాదనలు పంపటం పట్ల భక్తులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారన్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఆలయాన్ని దుర్గ గుడికి దత్తత ఇచ్చి భూములను కబ్జా చేయాలనే ప్రయత్నం చేశారని ఆరోపించారు. వైసిపి అధికారంలోకి వచ్చాక సదరు ఆలయాన్ని ఎండోమెంట్ పరిధిలోకి తీసుకువచ్చి జీర్ణస్థితిలో ఉన్న ఆలయాన్ని పునరుద్ధరించినట్లు చెప్పారు. .ప్రస్తుతం కూటమి నాయకులు కోట్లాది రూపాయల విలువైన ఆలయ భూములపై కన్నేసి జిల్లా కలెక్టర్‌ను అడ్డుపెట్టుకొని హస్త గతం చేసుకోవాలని చూస్తే ఊరుకోమన్నారు. గతంలో ఇటువంటి చర్యలను రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఖండించిందని అవసరమైతే బహిరంగ వేలం ద్వారా భూములు అమ్మి వచ్చిన మొత్తాన్ని ఆలయ ఖాతాకు జమ చేయాలన్నారు. స్థానిక వైసీపీ నేతలు పాల్గొన్నారు



మాట్లాడుతున్న పేర్ని నాని



పోస్టరు విడుదల చేస్తున్న యుటిఎఫ్ నాయకులు

యుటిఎఫ్ రణభేరి జాతా పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- కలక్టరేట్ (కృష్ణా) : పాఠశాల విద్యారంగ సమస్యలు, ఆర్థికపరమైన సమస్యలపై సెప్టెంబర్ 15 నుండి 19 వరకు జరిగే యుటిఎఫ్ రణభేరి జాతాను విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యదర్శి కేఏ ఉమామహేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బి కనకారావు, పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మచిలీపట్నం యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఆదివారం రణభేరి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడిచిన ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదని, ఉపాధ్యాయులపై యాప్‌ల పనిభారం, పి 4, విద్యాశక్తి కార్యక్రమాలు, పరీక్ష మూల్యాంకనం, ఆన్లైన్ అప్లోడ్, గ్రీన్ పాస్పోర్ట్ మొదలైన బోధనేతర పనులు పనిభారం విపరీతంగా ఉపాధ్యాయులపై మోపుతున్నారని, తద్వారా విద్యాబోధనకు ఆటంకంగా ఉందని ఉందన్నారు. కష్ణాజిల్లాలో సెప్టెంబర్ 15 న యుటిఎఫ్ రణభేరి జాత జరుగుతుందని, తదుపరి సెప్టెంబర్ 25న రాష్ట్రంలో బహిరంగ సభ ద్వారా యుటిఎఫ్ రణభేరి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాలన్నింటిలో ఉపాధ్యాయులు అందరూ పాల్గొని, విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యన్ వెంకటేశ్వరరావు, సిహెచ్ రాజశ్రీధర్ కె రంగనాథ్, జిల్లా కార్యవర్గ సభ్యులు అబ్దుల్ వహీద్, కే రాజశేఖర్, ఎం సత్యనారాయణ, శివకుమార్, కె అర్జున్, సుబ్రహ్మణ్యం, జి ఆనంత్, ఎం ఫణి కిరణ్,అడపా శ్రీనివాసరావు, సిహెచ్ శివరామకష్ణ, పి పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

పలు దేవాలయాలు మూసివేత

ప్రజాశక్తి- మొవ్వ : కూచిపూడి శ్రీ గంగా బాలా త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర దేవాలయం ఆదివారం ఉదయం 10 గంటలకు తలుపులకు తాళాలువేశారు. సోమవారం ఉదయం 9 గంటలకు భక్తుల దర్శనార్థం తెరుస్తామని దేవాలయం పాలకమండలి సభ్యులు పసుమర్తి నారాయణమూర్తి, అర్చకులు పెనుమూడి సతీష్ కుమార్ శర్మ, పెనుమూడి పూర్ణచంద్రశేఖర శర్మ తెలిపారు. **ప్రజాశక్తి-కోడూరు :** చంద్రగ్రహణం పురస్కరిం చుకొని కోడూరు మండలంలోని పలు దేవాలయాలను మూసివేశారు. ఉల్లిపాలెం శ్రీమన్నారాయణ స్వామి దేవాలయం, హంసలదీవి వేణు గోపాలస్వామి దేవాలయం, కోడూరు శ్రీ గంగానమ్మ, కనక దుర్గమ్మ, విశ్వనాథపల్లి శ్రీ అద్దంకి నాంచారమ్మ, అమ్మవారి దేవాలయాలు, కోడూరు సాయి బాబా ఆలయం, వెంకటేశ్వర ఆలయాలను మూసివేశారు. మళ్లీ సోమవారం ఉదయం ఆలయ సంప్రోక్షణ అనంతరం దేవాలయాలు తిరిగి తెరుచుకొనున్నాయి.

సీతారాం ఏచూరికి నివాళి

ప్రజాశక్తి-బంటుమిల్లి : సిపిఎం బంటుమిల్లి శాఖ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతిని గాజుల సురేష్ అధ్యక్షతన ఆదివారం బంటుమిల్లిలో నిర్వహించారు. ముందుగా ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఎం మండల కార్యదర్శి మాజేపి శివ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏచూరి ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వంగల రాజు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు ధనశ్రీ, బంటుమిల్లి శాఖ కార్యదర్శి లంక దాసుల అజయ్ గోష్ పాల్గొన్నారు.





సిపిఎం రాష్ట్ర నాయకురాలు యార్లగడ్డ జోయకు పరామర్శ

ప్రజాశక్తి-వీరులపాడు : సిపిఎం సీనియర్ నాయకురాలు, రాష్ట్ర మహిళా ఉద్యమ నేత యార్లగడ్డ జోయను సిపిఎం నాయకులు ఆదివారం పరామర్శించారు. అనారోగ్యంతో చందర్లపాడులోని స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న ఆమెను సిపిఎం సీనియర్ నాయకులు వట్టి కొండ పార్థసారథి, కోదూరు పిచ్చరావు, వట్టికొండ రమేష్, మహిళా నాయకురాలు చాంగు బేగం, మంగళిపేట సుందర్రావు, పల్లెకంటి బాబు, వట్టికుంట భగీరథ, సిపిఎం మండల కార్యదర్శి చాట్ల రవి, పల్లికంటి ప్రసాదు, గడ్డం ప్రభాకర్ రావు తదితరులు ఆమె నివాసానికి వెళ్లి పరామర్శించి త్వరగా కోలుకోవాలని కోరారు.

రైతులు ఆందోళన చెందొద్దు : ఆర్‌డిఓ

ప్రజాశక్తి-మైలవరం

ప్రభుత్వ మార్గ దర్శకాలకు అనుగుణంగా విజయవాడ డివిజన్ వ్యాప్తంగా యూరియా, ఇతర ఎరువుల పంపిణీకి చర్యలు చేపట్టామని, ఎరువుల సరఫరా సజావుగా సాగుతుందని విజయవాడ ఆర్‌డిఓ కావూరి చైతన్య అన్నారు. అగ్రికల్చర్ అవుట్ రీచ్ (జన జాగృతి) కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ, వ్యవసాయ, ఉద్యాన, సహకార, మార్కెట్ తదితర శాఖల అధికారుల పర్యవేక్షణలో అధికారులు ఇంటింటికి వెళ్లి ఎరువులపై అవగాహన కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం మండలంలోని పుల్లూరులో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్డీవో కావూరి చైతన్య పాల్గొన్నారు. పంట దశను బట్టి ఎరువుల వినియోగం ఎలా ఉండాలని అనే దానిపై అవగాహన కల్పించారు.

వినాయకుడి ఊరేగింపులో మారణాయుధాలు ప్రదర్శన

ప్రజాశక్తి-వీరులపాడు : మండలంలో నరసింహారావుపాలెం గ్రామంలో వినాయకుడి విగ్రహనిమజ్జన వర్గానికి చెందిన యువత మరణాయుధాలతో, రెచ్చగొట్టే ధోరణిలో ఊరేగించారు. సమస్యాత్మక ప్రాంతంగా పేరొందిన గ్రామంలో ఆయుధాలు ప్రదర్శించడం దేనికి సంకేతమని గ్రామ పెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి చర్యల వల్ల భవిష్యత్తులో ఎలాంటి అఘాయిత్యాలు జరుగుతాయోనని ప్రజలు భయపడుతున్నారు. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా వారిపై పోలీసులు చర్య తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. నరసరావు పాలెంలో గత 30 సంవత్సరాలుగా రెండు సామాజిక వర్గాల మధ్య ఇలాంటి ఆధిపత్యం ధోరణి కొనసాగుతూనే ఉంది. గతంలో వారి మధ్య జరిగిన ఘర్షణలో రెండు వర్గాలకు చెందిన వ్యక్తులు హత్యలకు గురయ్యారు. అనేక మందిపై బైండర్ కేసులు ఉన్నాయి. పోలీసులు కఠినమైన చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి-జి.కొండూరు : ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలంటూ పిఆర్‌టియు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. మండలంలోని జికొండూరులో యూనియన్ నాయకులు ఆదివారం మీడియాతో మాట్లాడుతూ విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం సెల్ఫ్ అసిస్టెంట్ పరీక్ష నిర్వహణకు పాత పద్ధతి ప్రకారమే పేపర్స్ పై రాసే పద్ధతిని ప్రవేశపెట్టాలని అన్నారు. రిటైర్డ్ ఉపాధ్యాయులకు రావలసిన అన్ని బెనిఫిట్స్‌తో పాటు మహిళా ఉపాధ్యాయులకు అమలయ్యే చైల్డ్ కేర్ లీవ్ నిబంధనలను సడలించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పిఆర్‌టియు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు షేక్ నవాబు జానీ, ప్రధాన కార్యదర్శి సోల రాఘవ రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ కోసూరి రాజశేఖర్, మండల అధ్యక్షులు నెమలిపురి శ్రీనివాసులు పాల్గొన్నారు.

మహిళలకు రక్షణ కల్పనలో ప్రభుత్వం విఫలం : ఐద్వా

ప్రజాశక్తి-ఎ కొండూరు

భారతదేశానికి స్వతంత్రం వచ్చి 78 ఏళ్లు గడిచినా నేటికీ మహిళలపై అఘాయిత్యాలు కొనసాగుతూనే ఉన్నాయని, ఇప్పటికీ మహిళలకు భద్రత కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి కె శ్రీదేవి అన్నారు. ఐద్వా ఎ కొండూరు మండల నాలుగవ మహాసభ ఆదివారం మండలంలోని చీమలపాడు గ్రామంలో మండల అధ్యక్షురాలు టి విజయలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సభలో ఆమె మాట్లాడుతూ సమాజంలో నేటికీ మహిళల పట్ల వివక్ష కొనసాగుతోందని అన్నారు. ప్రజాస్వామ్యం, సమానత్వం, స్త్రీ విముక్తి నినాదంతో ఐద్వా సాగిస్తున్న పోరాటాలను ఈ సందర్భంగా ఆమె వివరించారు. మహిళల హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. తొలుత ఐద్వా పతాకాన్ని ఐద్వా సభ్యురాలు పి.ఎలిజిబెత్ రాణి ఆవిష్కరించారు. మహిళా సంఘం రాష్ట్ర మాజీ నాయకురాలు మానికొండ సూర్యావతి చిత్రపటానికి శ్రీదేవి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఐద్వా ఎ కొండూరు మండల అధ్యక్షురాలిగా మేకల స్వర్ణ, ఉపాధ్యక్షురాలుగా పి శోభ, ప్రధాన కార్యదర్శిగా ఆళ్ల ఉమాదేవి, సహా మొత్తం 15 మందితో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి ఉమాదేవి ప్రవేశపెట్టిన నివేదికను మహాసభ ఆమోదించింది.



సభలో మాట్లాడుతున్న శ్రీదేవి

వెల్లంకిలో తహశీల్దార్ పర్యటన

ప్రజాశక్తి-వీరులపాడు

వెల్లంకి గ్రామంలో ఎమ్మార్వో రవికుమార్ పర్యటించారు. ఈ పర్యటనలో ఆయన యూరియాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో రవికుమార్ మాట్లాడుతూ గ్రామంలోని రైతులు యూరియా గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సొసైటీలో యూరియా బస్తా రూ.266లకు అందుబాటులో ఉందని తెలిపారు. యూరియా లేదని అధికారులు చెబితే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

రైతులకు సరిపడా యూరియా అందించాలి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

రైతులకు సరిపడా యూరియా అందించి వారిని ఆదుకోవాలని రైతు సంఘం డివిజన్ నాయకులు కాకనబోయిన లింగరావు కోరారు. మండలంలోని అనుమంచిపల్లి గ్రామంలో రైతు సేవా కేంద్రంలో ఆదివారం రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమాన్ని రైతు సంఘం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా మండల తహసిల్దార్ మనోహర్, మండల వ్యవసాయ అధికారి వరలక్ష్మి, రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం లింగరావు మాట్లాడుతూ రైతులకు యూరియా సకాలంలో అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు సరిపడా యూరియా అందించాలని లేకపోతే రైతు సంఘం ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోట కృష్ణ, షేక్ జాన్ సాయబ్, డి భాస్కర్ రైతులు పాల్గొన్నారు.

'అన్నదాత పోరు' గోడపత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి - తిరువూరు

ఈనెల 9వ తేదీన జిల్లా స్థాయిలో నందిగామలో జరగనున్న అన్నదాత పోరు గోడపత్రికలను తిరువూరులోని వైసీపీ నియోజకవర్గ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షులు తాళ్లూరి నవీన్ రైతులతో కలిసి ఆదివారం ఆవిష్కరించారు. బస్తా యూరియా కోసం రోజులు తరబడి ఎదురు చూడాల్సిన పరిస్థితులు దాపురించాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని రైతులకు సరిపడా యూరియా అందించాలని డిమాండ్ చేశారు. వైసీపీ నాయకులు అధ్యక్షు లు వెదురు గోపిరెడ్డి, వై. రామచంద్రారెడ్డి, ముక్కామల సీతారామయ్య, చెన్ను కృష్ణ



ప్రసాద్, మామిడి కుటుంబరావు, మోదుగు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చెరువును తలపిస్తోన్న వీరులపాడు బస్టాండ్

ప్రజాశక్తి- వీరులపాడు

వీరులపాడు మండలంలో ఇటీవల కురిసిన వర్షానికి ఆర్‌టిసి బస్టాండ్ చెరువుగా మారిపోయింది. వర్షపు నీరంతా బస్టాండ్ ఆవరణలోకి చేరడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వీరులపాడు బస్టాండ్ నుండి పెద్దాపురం, కంచికచర్ల, విజయవాడ, చౌటపల్లి రోడ్డు, చవటపల్లి, ఎల్లంకి, పీర్లపాడు తదితర ప్రాంతాలకు బస్సులు నడుస్తున్నాయి. వందలాది మంది ప్రయాణికులు ఈ బస్టాండ్ నుండి వివిధ ప్రాంతాలకు ప్రయాణం సాగిస్తుంటారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు బస్టాండు ఆవరణం మొత్తం నీటితో నిండిపోయింది. వర్షపు నీరు సైడ్ డ్రెయిన్‌లోకి వెళ్లే మార్గం లేకపోవడంతో నీరు నిలిచి దోమలకు ఆవాసంగా మారింది. బస్టాండులో నుంచి కనీసం బస్సులు వెళ్లేందుకు కూడా వీలులేకుండా పోయింది. విజయవాడ, జగ్గయ్యపేట డిపోలకు వచ్చే బస్సులు రోడ్డు మీద పార్కింగ్ చేసుకుని రాకపోకలు సాగిస్తున్నారు. దీంతో బస్టాండు నిరుపయోగంగా మారింది. బస్టాండ్ ఆవరణ మొత్తం చెత్తాచెదారంతోపాటు మురుగునీరు నిల్వ



ఉండడంవల్ల ప్రజలు ముక్కులు మూసుకొని ప్రయాణాలు సాగిస్తున్నారు. మురుగునీటి కారణంగా దోమలు వృద్ధి చెందుతుండడంతో విషజ్వరాలు ప్రబలుతాయని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బస్టాండ్ నిరుపయోగంగా మారడంతో అసాంఘికలాపాలకు అడ్డాగా మారింది. దీనితో ప్రయాణికులు రాకపోకలు సాగించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రయాణికులు ఆర్‌టిసి అధికారుల దష్టికి సమస్యను తీసుకెళ్లినా పట్టించుకున్న దాఖలాలు లేవు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రయాణికులు కోరుతున్నారు.

కళారూపాలతోనే ప్రజల్లో చైతన్యం : పిఎన్ఎం

ప్రజాశక్తి-ఎ కొండూరు

నిరంతరం సమస్యలను ఎదుర్కొంటున్న ప్రజలు శాస్త్రీయ దృక్పథంతో కళారూపాలతోనే చైతన్యవంతులు అవుతారని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు జీవీ రంగారెడ్డి అన్నారు. డాక్టర్ గరికపాటి రాజారావు వర్ధంతిని చీమలపాడులో ప్రజానాట్యమండలి జిల్లా సహాయ కార్యదర్శి పి.వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ గరికపాటి రాజారావు ప్రజానాట్యమండలి కళాకారుడిగా ప్రజలను చైతన్యవంతులను చేయడంలో తన జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు. తొలుత రాజారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి నాయకులు పంతంగి తులసి ఎం నాగమణి ఎం లక్ష్మి ఎల్ రాణి తదితరులు పాల్గొన్నారు.



కన్నుల పండువగా గణనాధుని నిమజ్జనం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలోని 23వ వార్డు మంగలి బజార్‌లో టీం ఎంజీబీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుని నిమజ్జనం కన్నుల పండుగగా జరిగింది. నిమజ్జనం సందర్భంగా గణనాధుని చూసేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. శనివారం రాత్రి 8 గంటల సమయంలో వేదాద్రి గ్రామంలో గల కష్ణా నదిలో గణనాధుని నిమజ్జనం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కమటాల మహేష్, కనిగిరి భాను, కమటాల సతీష్, కనిగిరి సుబ్బారావు, గడ్డం చంద్రశేఖర్, గడ్డం శ్రీకాంత్, సంగేపు కార్తీక్, కమటాల లాల్మ, పులిపాటి నాగమల్లేశ్వరరావు, నాగేంద్ర, కత్తి గోపి, ప్రసాద్, మందుల తేజ, దుప్పల నరసింహారావు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మండలంలోని తిరుమలగిరి గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న నిత్యాన్నదాన కార్యక్రమానికి హైదరాబాద్ వాస్తవ్యులు దిడ్డి విశ్వనాథ్ శ్రీరామ్ రూ.10,116 అందజేశారు. అనంతరం దాతలకు స్వామివారి ప్రసాదాలు అందజేశారు.

వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్‌గా పార్వతి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట



వడ్డెర వెల్ఫేర్, డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా చిల్లకల్లు గ్రామానికి చెందిన జగ్గయ్యపేట మండల మాజీ ఎంపీపీ, మాజీ కృష్ణాజిల్లా గ్రంథాలయం డైరెక్టర్ తాళ్లూరి పార్వతిని నియమించారు. వడ్డెర సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న పార్వతి, ఆమె భర్త తాళ్లూరు వెంకటేశ్వర్లుకు పలువురు నాయకులు అభినందనలు తెలిపారు.

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 7
సోమవారం 8 సెప్టెంబరు 2025

యూరియా వాడకంపై అధికారుల ప్రచారం




గన్నవరంలో...



గుడ్లవల్లేరులో...

ప్రజాశక్తి-గన్నవరం : ఎకరానికి 30 కేజీల యూరియా మాత్రమే వేయాలని, రెండు, మూడో విడతల్లో నానో యూరియా పిచికారి చేయాలని కోరుతూ ఆదివారం మండల స్థాయి అధికారులు గ్రామాల్లో ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఎంపీడీవో స్వర్ణలత, వ్యవసాయ మండల అధికారి శివప్రసాద్, పంచాయతీ కార్యదర్శి గంటా సాయిబాబు, రైతు భరోసా కేంద్రం సిబ్బంది మండలంలోని కొండపావులూరు, కేసరపల్లి గ్రామాల్లో ప్రచారం చేపట్టారు. రైతుల ఇళ్లకు వెళ్లి యూరియా వాడకంపై అవగాహన కల్పిస్తున్నారు. స్వర్ణలత మాట్లాడుతూ.. మొదటి విడతగా ఎకరానికి 30 కేజీలు వేస్తే సరిపో తుందని, రెండు మూడు విడతల్లో యూరియా అందుబాటులో ఉంటే వెయ్యాలని, లేనియెడల నానో యూరియా పిచికారి చేయాలని చెప్పారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** వరి పంటకు సరిపడా రీతిలో యూరియాని ఉపయోగించాలని వీఆర్వో ప్రకాష్ తెలిపారు. మండల కేంద్ర మైన గుడ్లవల్లేరు లో యూరియా వాడకంపై అవగాహన కార్యక్రమాన్ని రైతులతో ఆదివారం నిర్వహించారు. ఎస్ఇఆర్ ఎం ఎడ్యుకేషన్ సంస్థల చైర్మన్ వల్లభనేని వెంకట్రావు, గ్రామపంచాయతీ కార్యదర్శి ఏజేయల్ నరసింహారావు, వల్లభనేని రంగబాబు, రైతులు పాల్గొన్నారు.అలాగే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి రైతుకు యూరియా అందిస్తామని ఎంపీడీవో మహమ్మద్ ఇమ్రాన్ ఆదివారం తెలిపారు. మండలంలోని వడ్లమన్నాడు గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ప్రతి ఒక్క రైతుకు యూరియా అందుబాటులోకి వస్తుందని ఎవరు కూడా ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఆయన అన్నారు. పంచాయతీ కార్యదర్శి బివి రమణ డోర్ టు డోర్ తిరిగి రైతులకు అవగాహన కల్పించారు.**ప్రజాశక్తి-మోపిదేవి :** మోపిదేవిమండలంలో యూరియా కొరత లేదని రైతులెవరు ఆందోళన చెందవద్దని వ్యవసాయ అధికారి హెప్సిబారాణి స్పష్టం చేశారు. ఆదివారం మోపిదేవిలో రైతులకు యూరియాపై ఏవో అవగాహన కల్పించారు యూరియా నిర్ణీత ధరకు మించి డీలర్ గాని, సొసైటీ



చల్లపల్లిలో...

గాని అమ్మినట్లు తెలిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ బల్ల సీతారాం ప్రసాద్ మాజీ సర్పంచ్ రావి నాగేశ్వరరావున తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** రైతులు యూరియా కొరకు ఆందోళన చెందవలసిన అవసరం లేదని చల్లపల్లి మండల వ్యవసాయ అధికారి కె. మురళీకష్ణ రైతులకు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం తాసిల్దార్ బి వనజాక్షి, ఎంపీడీవో ఎ. వెంకటరమణ, మండల వ్యవసాయ అధికారి మురళీకష్ణ సచివాలయ సిబ్బందితో కలిసి బందాలుగా ఏర్పడి మండలంలోని సచివాలయాల పరిధిలోని అన్ని గ్రామాలలో యూరియా లభ్యత, వాడకంపై రైతులకు ఆదివారంఅవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి కె. మురళీకష్ణ మాట్లాడుతూ ఇప్పటికే మండలంలో 1998 టన్నుల గాను 1158 టన్నులు యూరియా సరఫరా చేసినట్లు వివరించారు. నానో యూరియా వాడకంపై రైతులకు అవగాహన కల్పించారు. పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు చంద్రశేఖర్‌కు సన్మానం

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఇటీవల రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతగా ఎంపికైన అవనిగడ్డకు చెందిన ఉపాధ్యాయులు తుంగల చంద్రశేఖరరావును గరికపాటి వెంకటేశ్వరరావు(పెద్దబ్బాయి) మిత్ర బృందం ఆదివారం ఘనంగా సత్కరించారు. వెంకటేశ్వరరావు కార్యాలయం(ఎస్ వి డ్రై క్లీనింగ్ సెంటర్) వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో చంద్రశేఖర రావును శాలువాలు పూలదండలతో ఘనంగా సత్కరించారు. నవజీవన్ విద్యాసంస్థల అధినేత కొండవీటి ఈశ్వరరావు, కోడూరు మండల మాజీ జడ్పిటిసి బండే శ్రీనివాసరావు, వైసీపీ నియోజకవర్గ యూత్ విభాగం అధ్యక్షులు చింతలపూడి బాలు, గరిక పాటి వెంకటకష్ణారావు, మాదివాడ సుజయ్ పాల్గొన్నారు

మోపిదేవి ఆలయంలో హైకోర్టు న్యాయమూర్తి

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి గ్రామం లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని ఆదివారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హరి హరనాథ్ శర్మ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. దేవస్థానానికి విచ్చేసిన జస్టిస్ హరి హరనాథ్ శర్మ కు ఆలయ సూపర్డెంట్ బొప్పన సత్యనారాయణ, ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రసాదాలు అందించారు.



చిత్రపటం అందిస్తున్న ఆలయ అధికారులు

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవిలో రైతు నర్రా నారాయణరావు మృతి చెందగా వారి కుటుంబానికి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ ఆధ్వర్యంలో ఆదివారం రూ.పది వేలు ఆర్థిక సహాయం చేశారు. సంఘ సభ్యుల సంక్షేమ నిధి నుంచి ఈ సహాయాన్ని నారాయణరావు మట్టి ఖర్చుల నిమిత్తం వారి కుమారునికి సంఘ చైర్ పర్సన్ పరుచూరి శ్రీనివాసరావు అందచేశారు. కార్యక్రమంలో సొసైటీ సీఈఓ ఎం.శ్రీని వాసరావు, ఉప్పాల రమేష్ బాబు, సంఘ సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి గూడూరు :** దేవాంగ యూత్ సేవా కార్యక్రమాలలో భాగంగా గూడూరు మండలంలోని కప్పలదొడ్డి గ్రామంలో చేనేత కుటుంబా నికి చెందిన మరకా శ్రీలక్ష్మి అనే మహిళకు వైద్య ఖర్చుల నిమిత్తం 55 వేల రూపాయలను యూత్ సేవా సమితి సభ్యులు ఆదివారం అందించారు. కొన్ని నెలల నుండి కాలుకి ఇన్ఫెక్షన్ సోకి బాధపడుతూ ఉండడంతో కప్పలదొడ్డి గ్రామంలోని శ్రీలక్ష్మి ఇంటికి వెళ్లి దేవాంగ యూత్ సభ్యులు సాయాన్ని అందజేశారు. కప్పలదొడ్డి గ్రామం సర్పంచ్ యక్కల నాగరాజు, మాజీ సర్పంచ్ కట్ట మునేశ్వరరావు, పేరిశెట్టి నాగ రవి పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై పోరాటం : సిఐటియు

ప్రజాశక్తి- నందిగామ : మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలపై పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని మిడ్డే మీల్స్ వర్కర్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్‌సిహెచ్ సుప్రజ, సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఏ.వెంకటేశ్వరరావు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) ఎన్టిఆర్ జిల్లా 5వ మహాసభ ఆదివారం నందిగామ ఎస్‌టియు భవనంలో యూనియన్ నాయకులు పార్వతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సుప్రజ, వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికులను ప్రభుత్వం కార్మికులుగా గుర్తించి కనీస వేతనాలు, మెనూ చార్జీలు పెంచాలని, సామాజిక భద్రత కల్పించాలని, బడ్జెట్ పెంచాలని, పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించరాదని, అధిక ధరలు



మధ్యాహ్న భోజన కార్మికుల నూతన కమిటీ

అరికట్టాలని, రాజకీయ వేధింపులు, ఆక్రమ తొలగింపులు ఆపాలని, కనీస వేతనాలు, సంక్షేమ చట్టాల అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కే గోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఎన్టీఆర్ జిల్లా నూతన అధ్యక్షురాలుగా ఆదూరి సుశీల, కార్యదర్శిగా ఎన్.సి.హెచ్ సుప్రజ, కోశాధికారిగా రాజేశ్వరి, దుర్గ భవాని ఈశ్వరమ్మ, పార్వతి,పద్మ,సావిత్రి, శాసమ్మ, ఎన్నికయ్యారు.

గోపి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : సెప్టెంబర్ 3న జూపూడి పేలుడు సంఘటనలో తీవ్ర గాయాలపాలై మృతి చెందిన గోదా గోపి కుటుంబాన్ని ఆదుకోవాలని బాధిత కటుంబ సభ్యులు సంఘటన స్థలంలో ఆదివారం ధర్నా చేశారు. మృతుడి భార్య స్వాతి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని, తనకు అభిరామ్, భార్గవ్ పిల్లలు ఉన్నారని, ఇంటి పెద్దను కోల్పోవడంతో తమ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేసింది. కంచికచర్ల ఎంపిటిసి సభ్యులు ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ సంఘటన జరిగి ఇన్ని రోజులైనా పేలుడుకు సంబంధించిన విచారణ నత్తనడకన సాగుతుందని, వెంటనే జిల్లా కలెక్టర్ లక్ష్మీశా, స్థానిక ఎమ్మెల్యే వసంత కష్ణ ప్రసాద్ స్పందించి బాధితుడు కుటుంబానికి రూ.30 లక్షల ప్రకటించాలని డిమాండ్ చేశారు. మృతుడి తల్లి కష్ణవేణి మాట్లాడుతూ ముసలి వయసులో తన మనవళ్ళ పోషణ ఎలా చేయాలో తెలి యడం లేదని ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరారు.

ఎరువుల పంపిణీ పరిశీలన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మండలంలోని అనుమంచిపల్లి గ్రామంలో ఎరువుల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం మండల వ్యవసాయ అధికారి వి వరలక్ష్మి, మండల తాశీల్దార్ మనోహర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వరలక్ష్మి మాట్లాడుతూ 15 టన్నులు యూరియా గ్రామంలో పంపిణీ చేయటం జరిగిందని తెలిపారు. సోమవారం ఇంకో 22 టన్నులు సరఫరా చేయడం జరుగుతుందని, రైతులు ఆందోళన చెందనవసరం లేదని తెలిపారు.

పలువురికి సన్మానం

ప్రజాశక్తి-కంకిపాడు : జిల్లా ఎస్సీ, ఎస్టీ కమిషన్ విజిలెన్స్ మెంబర్ కొండా నాగేశ్వరరావు, ఉయ్యూరు యార్డు చైర్మన్ కొండా ప్రవీణ్ లను టిడిపి నాయకులు తుమ్మలపల్లి హరికష్ణ, సర్పంచ్ బాకీ రమణ, ఉప సర్పంచ్ రాచూరి చిరంజీవి, బీఎస్పీ నేత గూదే జయప్రకాష్, న్యాయవాది కె శివయ్యలు ఆదివారం సన్మానించారు. ఎస్సీలకు టీడీపీలో సముచిత స్థానంను కేటాయించినందుకు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ కు ఈ సందర్భంగా వారు తమ కతజ్ఞతలు తెలిపారు.

రైతుబజార్ ఏర్పాటు చేయాలని వినతి

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్ (గన్నవరం) : హనుమాన్ జంక్షన్ బాపులపాడులో ప్రభుత్వ రైతు బజారు ఏర్పాటు చేయాలని గన్నవరం మార్కెట్ యార్డ్ చైర్మన్ గూడవల్లి నరసింహారావుకు గన్నవరం జనసేన సమన్వయ కర్త చలమలశెట్టి రమేష్ బాబు వినతిపత్రం ఆదివారం అందించారు. సానుకూలంగా స్పందించిన చైర్మన్ కూటమి నేతలతో చర్చించి స్థలం పరిశీలించి త్వరలోనే హనుమాన్‌జంక్షన్ లో ప్రభుత్వ రైతు బజార్ ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నరసయ్య మాట్లాడుతూ హనుమాన్ జంక్షన్ లో సామాన్య ప్రజలు కూరగాయలు కొనుగోలు చేసేందుకు ఇబ్బంది పడుతున్నారని ప్రైవేటు రైతు బజార్ లో అధిక ధరలు అమ్మడం వల్ల సామాన్యులు పడుతున్న ఇబ్బందులు తమ దష్టికి వచ్చాయన్నారు.

ఉద్యోగాలు సాధించిన వారికి సత్కారం


ప్రజాశక్తి-కోడూరు : మండల పరిధిలోని లింగారెడ్డి పాలెం గ్రామపంచాయతీ శివారు జరుగువానిపాలెం గ్రామానికి చెందిన 15 మంది యువతీ యువకులు ఈ ఏడాది నిర్వహించిన పోలీసు రిక్రూట్మెంట్, మెగా డీఎస్సీలలో ఉద్యోగాలు సాధించారు. ఈ సందర్భంగా శనివారం సాయంత్రం జరుగువానిపాలెం గ్రామం ప్రధాన సెంటర్లో గ్రామపంచాయతీ సర్పంచ్ ఎర్రంశెట్టి శ్రీకనకదుర్గ, కోడూరు సబ్ ఇన్స్పెక్టర్ చాణుక్య చేతుల మీదగా యువతను ఘనంగా సత్కరించి అభినందించే కార్యక్రమాన్ని గ్రామస్తులు నిర్వహించారు. మార్కెట్ యార్డు డైరెక్టర్ జరుగు ఆదినారాయణ, యర్రంశెట్టి దామోదర్, బచ్చు రమేష్ సహకా సీతారావమ్మ, జరుగు నరసింహారావు, అప్పికట్ల మహేష్ పాల్గొన్నారు.

కొండలమ్మను దర్శించుకున్న యాత్రికులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వేమ వరం గ్రామంలో ఉన్న కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో ఆదివారం యాత్రికులు అమ్మవారిని దర్శించుకుని పాల పొంగళ్ళు సమర్పించి వారి మొక్కుబడులను తీర్చుకున్నారు. అమ్మవారి దేవస్థానానికి విచ్చేసిన భక్తు లకు ఉచిత ప్రసాదం, తాగునీరు, శానిటేషన్ ఏర్పాట్లు, ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా దర్శనం చేసుకునేం దుకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆకుల కొండల రావు పర్యవేక్షించారు. చంద్ర గ్రహణం కారణంగా మద్యాహ్నం 12.30 నిమిషాలకు దేవాలయం మూసివేశారు. మరల సోమవారం ఉద యం 9 గంటలకు విడుపు స్నానం,సంప్రోక్షణ , ఏకాంత అర్చనలు అనం తరం శ్రీ అమ్మవారి పునః దర్శనం కల్పిస్తామన్నారు.

కనపర్తిని కలిసిన నూతన డైరెక్టర్లు

ప్రజాశక్తి-అవనిగడ్డ : టిడిపి నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావును నూతనంగా నియమితులైన డైరెక్టర్లు టిడిపి కార్యాలయం వద్ద కలిశారు. ఇటీవల రాష్ట్రస్థాయిలో వివిధ కార్పొరేషన్లలో పదవులు పొందిన రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ పైడిపాముల కష్ణకుమారి, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పైడిపాముల స్వప్న, రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర మిషన్ కార్పొరేషన్ డైరెక్టర్ బో లెం నాగమణిలు శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు పదవులు దక్కడంలో సహకరించినందుకు శ్రీనివాసరావుకు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దివి ఘంటసాల మార్కెట్ కమిటీ చైర్మన్ లు కొల్లూరి వెంకటేశ్వరరావు, తోట కనకదుర్గ, చల్లపల్లి ఎంపీపీ కోట విజయ రాధిక, పాల్గొన్నారు.



సమజానికి స్వచ్ఛంద సంస్థలతో మేలు

ఎంపి కేశినేని శివనాథ్

ప్రజాశక్తి-విజయవాడ

స్వచ్ఛంద సంస్థలు సమాజానికి ఎంతో మేలు చేస్తాయని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. సెంట్రల్ నియోజకవర్గం లోని 33వ డివిజన్ ముత్యాలంపాడు, సత్యానారాయణపురం ప్రాంత ప్రజలకు ఉచితంగా శుద్ధి చేసిన మంచినీటిని అందించేందుకు ఏపీ క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ డి.జె.పి.ఎన్. రాజు తన సొంత నిధులతో శ్రీ దుర్గా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అత్యాధునిక రివర్స్ ఆస్మోసిస్ (ఆర్వో) ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. ఈ వాటర్ ప్లాంట్ ను ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, గద్దె రామ్మోహన్ కలిసి ప్రారంభించారు. అనంతరం శ్రీ దుర్గా చారిటబుల్ ట్రస్ట్ , డి.జె.పి.ఎన్. రాజు ని ముఖ్య అతిథులు అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా తాగునీరు అందించడం చాలా ముఖ్యమైన సేవ అని, మంచినీటి



సమస్యలు ఎదుర్కొంటున్న ప్రాంతాల్లో ఇలాంటి ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు పరిశుభ్రమైన మంచినీరు అందించవచ్చని, ప్రభుత్వం కూడా ఈ దిశగా కషి చేస్తుందని, త్వరలోనే సెంట్రల్ నియోజకవర్గం లోని ప్రతి డివిజన్ లో ఎన్టీఆర్ సుజల పథకాలను అమలు చేస్తామని తెలియజేశారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందుకే శుద్ధ జలం అందించడానికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలియజేసారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బొండా ఉమా మాట్లాడుతూ డి.జె.పి.ఎన్. రాజు స్వంత నిధులతో ఈ ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేసి ప్రజలకు ఉచితంగా నాణ్యమైన నీరు అందించడం చాలా ప్రశంసనీయమన్నారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ ప్రజలకు ఉచితంగా శుద్ధి చేసిన నీరు అందించడం గొప్ప పని అని, ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, ఇటువంటి ప్లాంట్ నిర్వహణకు అయ్యే విద్యుత్ ఛార్జీలలో రాయితీ కల్పించే యోచనలో ప్రభుత్వం ఉందని, భవిష్యత్తులో డి.జె.పి.ఎన్. రాజు ఆధ్వర్యంలో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు జరగాలని, ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు...

వరల్డ్ ఆర్చరీలో భారత్ అత్యుత్తమ ప్రదర్శన

- ఉత్కంఠభరితంగా భారత్-నెదర్లాండ్ మధ్య ఫైనల్ మ్యాచ్
- సిల్వర్ మెడల్ సాధించిన భారత ఆర్చర్లు జ్యోతి సురేఖ, రిషబ్ యాదవ్

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్

అంతర్జాతీయ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో రజత పతకాన్ని కైవసం చేసుకున్న భారత ఆర్చర్‌లు వెన్నం జ్యోతి సురేఖ, రిషబ్ యాదవ్‌లకు శాప్ ఛైర్మన్ రవినాయుడు అభినందనలు తెలిపారు. దక్షిణ కొరియాలోని గ్వాంగ్జులో హ్యుందాయ్ అంతర్జాతీయ ఆర్చరీ ఛాంపియన్‌షిప్ ఫైనల్ మ్యాచ్ ఆదివారం ఉత్కంఠభరితంగా సాగింది. ఈ ఫైనల్ మ్యాచ్‌లో నెదర్లాండ్ టీమ్‌పై భారత ఆర్చర్‌లు జ్యోతి సురేఖ, రిషబ్ యాదవ్ అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి రజత పతకం సాధించారు. కాంపౌండ్ మిక్స్‌డ్ టీమ్ విభాగంలో తమదైన శైలిలో ప్రతిభను కనబరిచారని, 74 దేశాల మధ్య జరిగిన వరల్డ్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో భారత సత్తా చాటిచెప్పారంటూ శాప్ ఛైర్మన్ ప్రశంసించారు. 2021 తర్వాత వరల్డ్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు ఇది రెండవ సిల్వర్ మెడల్ కావడం హర్షణీయమని వివరించారు.



దుర్గమ్మను దర్శించుకున్న పలువురు ప్రముఖులు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ

విజయవాడ కనకదుర్గమ్మను ఆదివారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జ్యోతిర్మయి కుటుంబ సభ్యులతో కలిసి దుర్గమ్మను దర్శించుకున్నారు. ఆదివారం అమ్మవారి దర్శనార్థం ఇంద్రకీలాద్రి విచ్చేసిన జస్టిస్ జ్యోతిర్మయికి ఆలయ కార్యనిర్వహణాధికారి శీనా నాయక్ ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం న్యాయమూర్తి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈఓ శీనా నాయక్ అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం అందజేశారు. అదేవిధంగా బెల్లంకొండ సాయి ఇంద్రకీలాద్రికి విచ్చేశారు. ఇక ఈ నెల 12న విడుదల కానున్న కిష్కింధాపురి చిత్రం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ దుర్గమ్మను ప్రార్ధించారు.

అర్బన్ బ్యాంకు ఎన్నికలకు ముగిసిన నామినేషన్లు

తెనాలి : ది కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ పాలకవర్గం ఎన్నికల ప్రక్రియలో నామినేషన్ ఘట్టం ఆదివారం 2 గంటలకు ముగిసింది. వాస్తవానికి రెండు వర్గాలు పోటీ పడాల్సిన పరిస్థితిలో ఈనెల 14న ఎన్నికలు జరగాల్సి ఉంది. అయితే టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఆధ్వర్యంలో ఏకగ్రీవం దిశగా పావులు కదిపారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, గుంటూరు ఎంపీ డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ సమిష్టి కృషితో కూటమి నిర్ణయించిన ప్యానల్ మాత్రమే నామినేషన్లు దాఖలు చేసింది. ఈ నేపథ్యంలో పాలకవర్గం దాదాపు ఏకగ్రీవం అయినట్లే. అయితే స్క్రూటి ని తదితర ప్రక్రియ అనంతరం సోమవారం ఎన్నికల అధికారి వెంకటేశ్వరరావు ఫలితాన్ని ప్రకటించే అవకాశం ఉంది.

విజయవాడలో కిష్కిందపురి యూనిట్ సందడి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్



విజయవాడ నగరంలో కిష్కిందపురి చిత్ర యూనిట్ సందడి చేసింది. తాను తొలిసారిగా హారర్ చిత్రంలో నటించానని ఈనెల 12న తాను నటించిన కిష్కిందపురి చిత్రం విడుదల కానుందని ప్రేక్షకులు తమ చిత్రాన్ని వీక్షించి విజయవంతం చేయాలని హీరో బెల్లంకొండ శ్రీనివాస్ కోరారు.... బందర్ రోడ్డులోని ఒక హెూటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చిత్ర హీరో బెల్లంకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇప్పటివరకు చాలా హారర్ కథలు వచ్చాయనీ, ఈ కథ మాత్రం చాలా యూనిక్‌గా ఉంటుందనీ, హారర్ థ్రిల్లర్, హారర్ మిస్టరీ ఈ రెండిటి బ్లెండ్‌తో చాలా కొత్తగా ఉంటుందన్నారు.. ఈనెల 12న విడుదల కానున్న కిష్కిందపురి చిత్రాన్ని ప్రేక్షకులు వీక్షించి విజయవంతం చేయాలన్నారు. హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ మాట్లాడుతూ తను చిన్నప్పటి నుంచి హారర్ చిత్రాలు చూస్తూ పెరిగానని తనకు హర్రర్ చిత్రాల్లో నటించడం ఎంతో ఇష్టమని అన్నారు. ఈ చిత్రంలో తాను దెయ్యం రూపంలో ప్రేక్షకులను భయపెడతానని తెలిపారు. బెల్లంకొండ శ్రీనివాస్ తో తాను నటించిన రాక్షసుడు సినిమా సూపర్ హిట్ అయిందని అలాగే కిష్కింధపురి చిత్రం కూడా విజయవంతం అవుతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఈ చిత్రాన్ని ప్రేక్షకులు వీక్షించి విజయవంతం చేయాలన్నారు

మండలి కృష్ణారావు శతజయంతి వేడుకలు

ప్రజాశక్తి-అవనిగడ్డ

దివిసీమలో 1977లో సర్వస్వం కోల్పోయిన దివిసీమను నిర్మించేందుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి కీర్తిశేషులు మండల వెంకటకష్ణారావు విపత్తు సాయానికి ప్రపంచాన్ని కదిలించిన బహనీయుడని తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రావి చంద్రశేఖర్ (చిట్టి) కొనియాడారు. ఆదివారం అవనిగడ్డ వంతెన సెంటర్లో వెంకట కష్ణారావు శత జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కష్ణారావు విగ్రహానికి రావి చిట్టి షేక్ సిలార్ హనుమకొండ వెంకటరమణ గజ్జల ఆంజనేయులు గజమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిట్టి మాట్లాడుతూ ఉప్పెనలో ధ్వంసమైన సముద్ర తీర గ్రామాలను ప్రభుత్వ సహాయంతో పాటు దేశ విదేశాల నుంచి దాతలను ఆహ్వానించి కష్ణారావు పున:నిర్మాణం చేయించారని తెలిపారు.

ఏకపాత్రాభినయంలో విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి-విజయవాడ



శ్రీరామకృష్ణా నాట్య మండలి (సాంస్కృతిక సేవా సంస్థ) స్వర్ణోత్సవ వేడుకల్లో భాగంగా తెలుగు రాష్ట్రాల స్థాయిలో నిర్వహించిన కపాత్రాభినయ పోటీల విజేతల వివరాలను సంస్థ ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ శ్రావణ్ కుమార్, ఆర్గనైజర్ పి సాయి శంకర్ వెల్లడించారు. సాంఘికం, చారిత్రక విభాగంలో ప్రథమ బహుమతి వడ్డాణం రాము (సామ్రాట్ అశోక్), ద్వితీయ బహుమతి బి రూపాశ్రీ (నాయకురాలు నాగమ్మ), తతీయ బహుమతి గోపాలుని వెంకట శ్రీనివాసరావు (చాణక్య ప్రతిజ్ఞ) లభించింది. జ్యూరీ బహుమతులు సంగాని ఏడుకొండలు (బాలచంద్రుడు), బి ఆంజనేయరాజు (పెద్దోడు) అందుకున్నారు. జూనియర్స్ (అన్నీ)లో ప్రథమ బహుమతి కె చాణక్య (చాణక్య శపథం), ద్వితీయ, తృతియ బహుమతులు సీహెచ్ లోకేష్ (అల్లూరి సీతారామరాజు), సీహెచ్ ఆరాధన (ద్రౌపది) గెలుచుకున్నాయి. జూరీ బహుమతి తనుష్ (స్వామి వివేకానంద)కు లభించింది. న్యాయ నిర్ణేతలుగా నందగిరి నరసింహారావు, హెచ్.వి.ఆర్.ఎస్.ప్రసాద్ వ్యవహరించారు. పౌరాణిక విభాగంలో ప్రథమ బహుమతి: కె నాగేశ్వరరావు (అర్జున ప్రతిజ్ఞ), ద్వితీయ, తృతీయ బహుమతులు జి.ఎన్.డి.కుసుమ సాయి (సత్యభామ), ఎస్.ఎ.ఎం.ఎస్. హమీద్ (లంకేశ్వరుడు).. మరో ఐదుగురికి కన్సోలేషన్ బహుమతులు ప్రకటించారు. న్యాయ నిర్ణేతలుగా వేమూరి నాగేశ్వరశర్మ, ఎల్.ఎన్.శర్మ వ్యవహరించారు.



